ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు

రంజాన్ శుభాకాంక్షలు

- ఎడిటర్

RNI NO.TELTEL/2010/33275

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com

గురువారం | 11-04- 2024 | సంపుటి: 15 , సంచిక: 09, | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/-

◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


# కవితకు నిరాశే!..

## సీబీఐ ప్రశ్నించొద్దన్న పిటిషన్ పై కోర్టులో విచారణ

- అప్లికేషన్ అందలేదన్న కవిత తరఫు న్యాయవాదులు
- ఏప్రిల్ 6వ తేదీనే ప్రశ్నించామన్న సీబీఐ
- షరతులు అమలు చేయాలన్న సూచించిన కోర్టు
- తదుపరి విచారణ ఏప్రిల్ 26కు వాయిదా

ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితకు మరోమారు నిరాశే ఎదురైంది. తీహార్ జైలులోఉన్న కవిత..తనను సీబీఐ ప్రశ్నించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 6న కోర్టును ఆశ్రయించారు. సీబీఐ అప్లికేషన్ తమకు అందలేదని వివరించారు. కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్ పై విచారణ కొనసాగింది. కవితను ప్రశ్నించడంపై రిప్లై దాఖలు చేయడం లేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. శనివారం రోజే ఆమెను ప్రశ్నించామని వివరించింది. మరోవైపు సీబీఐ కౌంటర్ దాఖలు చేయక పోవడంపై కవిత తరఫు న్యాయవాది మోహిత్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై తాము తమ వాదనలు వినిపిస్తామనికోర్టుదృష్టికి తీసుకెళ్లారు.భవిష్యత్తులో కవితను ప్రశ్నించాల్సి వస్తే, ముందుగానే తమకు సమాచారం ఇవ్వాలని సీబీఐకి చెప్పామని న్యాయమూర్తి కవిత తరఫు న్యాయవాదులకు సూచించారు. తదుపరి విచారణ ఏప్రిల్ 26 మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**షరతులు వర్తిస్తాయి**

ఈ కేసుకు సంబంధించి తీహార్ జైలులో ఉన్న కవితను ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీబీఐ రౌన్? అవెన్యూ కోర్టును సంప్రదించగా, న్యాయస్థానం షరతులతో కూడిన పర్మిషన్? మంజూరు చేసింది. ఆమెను ప్రశ్నించేందుకు ఒక రోజు ముందే జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని సీబీఐని ఆదేశించింది. విచారణ సమయంలో తప్పని సరిగా మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు పెట్టింది. ఇదే సమయంలో ప్రశ్నించే సమయంలో ల్యాప్ టాప్, ఇతర స్టేషనరీ తీసుకొచ్చేందుకు సీబీఐకి ఓకే చెప్పింది.

## భువనగిరి బాధ్యతలు

# రాజగోపాల్ రెడ్డికి..

**అవసరమైతే నేనూ క్యాంపెయిన్ కు వస్తా**
**జనగామలో మనకు భారీ మెజార్టీ పక్కా**
**ఈ నెల 21న చామల నామినేషన్ దాఖలు**
**తనతోపాటు కోమటిరెడ్డి బ్రదర్స్ హాజరవుతారన్న సీఎం**
**వచ్చే నెలలో మిర్యాలగూడ, చౌటుప్పల్ లో ప్రియాంక సభలు**
**ప్రచార వ్యూహాలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి):

భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రచార బాధ్యతలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అప్పగిస్తున్నట్లు సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. జూబ్లీ హిల్స్ లోని రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అక్కడే భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రచార వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. సెగ్మెంట్ పరిధిలోని జనగామలో మనకు ఎమ్మెల్యే లేరని అధైర్యపడొద్దని సీఎం అన్నారు. ఆ సెగ్మెంట్ పరిధిలోనే చామల కిరణ్ కు భారీ మెజార్టీ వస్తుందని

తరువాయి 2వ పేజీలో...

## ఎన్నికల్లో ఓట్ల కోసమే

# జీవన్ రెడ్డి మౌనం

**అవినీతికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ధర్మపురి అర్వింద్**

నిజామాబాద్: ఇతర దేశాలకు చెందిన ముస్లింలకు మనం పౌరసత్వం ఇస్తే ప్రత్యేకంగా ముస్లిం దేశాలు ఎందుకు ఉన్నట్లు అని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో మనది మోదీ కుటుంబంలో భాగంగా చాయ్?పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఏఏను 2019లో తెస్తే కాంగ్రెస్ లొల్లి పెట్టిందన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముస్లింలకు సైతం పౌరసత్వం ఇవ్వాలని ఆందోళన చేశాడన్నారు. కానీ ఇప్పుడు సీఏఏ అమలు చేస్తుంటే ఎన్నికలు ఉన్నాయని హిందువుల ఓట్ల కోసం జీవన్ రెడ్డి మౌనంగా ఉన్నాడని విమర్శించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద నిజామాబాద్ జిల్లాకు పసుపు, జగిత్యాల జిల్లాకు మామిడిని ఎంపిక చేశామని తెలిపారు. ఈ రెండు పంటల ఎగుమతులపై కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. పసుపును ఇతర దేశాలకు ఎగుమతి చేయడంతో మంచి ధర లభించిందన్నారు. పసుపు బోర్డు వస్తే విత్తనాలు, భూసార పరీక్షలు, గోదాములు, పసుపు శుద్ధి కర్మాగారాలు మొదలైనవి వస్తాయన్నారు. రైతుల కోసం మోదీ అనేక చర్యలు తీసుకున్నాడన్నారు. అవినీతి కారణంగానే చక్కెర పరిశ్రమలు తెరుచుకోవడం లేదన్నారు. మోదీ రాక ముందు వరికి మద్దతు ధర రూ. 1,300 ఉంటే.. ఇపుడు రూ. 2 వేలు దాటిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి కొమ్ము కాస్తోందని ఆరోపించారు. ఆర్మూర్ లో జీవన్ మాల్ విషయంలో అధికారం వచ్చిన వెంటనే నోటీసులు ఇచ్చి హడావుడి చేశారని, కాంగ్రెస్ నాయకులు, అధికారులకు కొంచెం చెల్లించగానే మళ్లీ సప్పుడు చేయడం లేదన్నారు. నిజామాబాద్ మార్కెట్ యార్డు తెలంగాణాలోనే పెద్దదని కానీ ఒక్క సౌలత్ ఏర్పాటు చెయ్యలేదని ఆయన విమర్శించారు.

## పక్కా ప్రణాళికతో త్రాగు నీటి

# సరఫరా చేపట్టాలి

పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజా కలం ప్రతినిధి)

పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలనీ,ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు,పాఠశాలల్లో

2లో

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కోనుగోలు
- పాఠశాలలో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి
- త్రాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు,పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## ఎంపీ ఎన్నికల్లో మాదిగలు

# కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

హన్మకొండ ఏప్రిల్ 10 (ప్రజాకలం న్యూస్) : తెలంగాణలో మాదిగలను రాజకీయంగా ఎదగకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం హరిత కాకతీయ హోటల్ లో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంఎల్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వివి వెంకటరత్నం సభ అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కాంగ్రెస్ కేవలం మాలలకు కొమ్ముకాస్తూ మాదిగలను రాజకీయంగా అణచివేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగలను అణచివేస్తున్న కాంగ్రెస్ కు ఓటు వేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వరంగల్ లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పూటకో పార్టీ మార్చి మాదిగల పదవులను దోచుకుంటున్న కక్కుర్తి పరుడైన కడియం శ్రీహరి కూతురికి టికెట్ ఇవ్వడం అంటే మాదిగల ఉనికిని దెబ్బతీసే కుట్ర అని విమర్శించారు దీన్ని మాదిగలంతా ఏకమై ఓటు రూపకంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్లో ఉన్న బీఆర్ఎస్ లో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ పార్టీలకతీతంగా మాదిగల ఉనికిని కాపాడుకోవడం కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ బిడ్డ అయిన బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మాదిగల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ జాతి అధ్యక్షులు వివి వెంకటరత్నం మాదిగ, హనుమకొండ బార్ ప్రెసిడెంట్ మాతంగి రమేష్ బాబు, హనుమకొండ స్పోర్ట్స్ సెక్రటరీ పి. చిరంజీవి, వరంగల్ సెక్రటరీ గోపిక రాణి, ఎంఎల్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొంగర పూర్ణచందర్ ,హనుమకొండ ఎం ఎల్ ఎఫ్ అధ్యక్షుడు గోవిందు, నాగభూషణం, అధికార ప్రతినిధి మంద సుభాష్ ,వరంగల్ ఎం ఎల్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ అమృతరావ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఈద్ ఉల్ ఫితర్

- ముగిసిన రంజాన్ ఉపవాసాలు
- దానధర్మాల పండుగకు సిద్ధమైన ముస్లింలు
- ప్రార్థనల కోసం ఈద్గాలు, మసీదులు ముస్తాబు

మెట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి) : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్న ముస్లింలు, దాన ధర్మాల పండుగలా భావించే 'ఈద్-ఉల్-ఫితర్'ను నేడు మెట్ పల్లి డివిజన్ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు మెట్ పల్లిలో ఈద్గాలను ముస్తాబు చేశారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు

తరువాయి 2వ పేజీలో...




## భువనగిరి బాధ్యతలు
# రాజగోపాల్ రెడ్డికి..

మొదటి పేజీ తరువాయి...

ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపుకోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. భువనగిరి కోమటిరెడ్డి బ్రదర్స్ కంచుకోట అని అన్నారు. ఈ టికెట్ ను కోమటిరెడ్డి ఫ్యామిలీ టికెట్ ఆశించిందని, కానీ అధినాయకత్వం ఎవరికి ఇచ్చినా గెలుపుకోసం కృషి చేస్తామని కూడా ప్రకటించిందని అన్నారు. అందులో భాగంగానే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. జనగామ కో-ఆర్డినేషన్ బాధ్యతను డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు.

**21న చామల నామినేషన్**

కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్? కుమార్ రెడ్డి ఈ నెల 21న నామినేషన్ దాఖలు చేయనున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి తాను కూడా వస్తానని చెప్పారు. తనతోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరవుతారని వివరించారు.

**వచ్చే నెలలో ప్రియాంక సభలు**

భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గానికి వచ్చే నెలలో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకే రోజు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రెండు సభలు నిర్వహించేందుకు ప్లాన్ చేశామని చెప్పారు. నల్లగొండ సెగ్మెంట్ పరిధిలోని మిర్యాలగూడలో ఉదయం, సాయంత్రం భువనగిరి సెగ్మెంట్ పరిధిలోని చౌటుప్పల్ లో మరో సభ జరగనుందని సీఎం వివరించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ పర్యటనలు కూడా ఉంటాయని చెప్పారు.

# నేడే ఈద్ ఉల్ ఫితర్

మొదటి పేజీ తరువాయి...

ఆచరించిన ముస్లింలు విరమించి ఈద్-ఉల్-ఫితర్‌ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. 'ఈద్-ఉల్-ఫితర్'ను దానధర్మాల పండుగగా భావిస్తారు. నిరుపేదలకు విస్మరించకూడదనే తాఖీదును అనుసరించి ప్రతి ముస్లిం తనకు తోచిన మేరకు ఫిత్రా(దానం) ఇస్తారు. పేద, ధనిక వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులందరి తరఫున ఫిత్రా చెల్లించాలనే వారి ఫర్జ్(నియమం). రంజాన్ చివరి ఉపవాసం రోజు నెలవంక చూశాక ఈద్ నమాజ్‌కు వెళ్లే ముందు ఫిత్రా చెల్లిస్తారు. నిరుపేదలు సైతం పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలనేది సారాంశం అందులో ఉంది. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈద్గాల్లో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా వింటారు. ఆలింగనాలు చేసుకుని పరస్పర శుభకాంక్షాలు (ఈద్‌ముబారక్) తెలుపుకుంటారు. పర్వదినం అంటే శుభవేళ, ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని తెలిసిందే. అన్ని మతాల పండుగల వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ లేదా ఈద్-ఉల్-ఫితర్ విశిష్టత ఇదే.. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం 'దివ్య ఖురాన్' గ్రంథం ఈ మానంలో అవిర్భవించడమే. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు. ఈద్-ఉల్-ఫితర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ముస్లిములు జరుపుకునే ముఖ్యమైన పండుగ. ముస్లింలు ఉపవాసం ఉండడానికి వీల్లేని షవ్వల్ మాసంలో మొదటి రోజు, అంతేకాక ఏకైక రోజు కూడా. ఈద్ షవ్వల్ మాసం తొలిరోజు అవుతుంది. చాంద్రమాన హిజ్రీ నెల తేదీలు స్థానికంగా చంద్రోదయంపై ఆధారపడివుండడంతో స్థానిక మతాధిపతులు నెలవంక కనిపించడంపై ఈ పండుగను ప్రకటిస్తారు. దాంతో ఈద్-ఉల్-ఫితర్ ప్రాంతాలవారీగా వేర్వేరు రోజుల్లో జరుపుకుంటూంటారు. మన దేశంలో ఈద్-ఉల్-ఫితర్ నేడు జరుపుకొంటున్నారు. ఈద్-ఉల్-ఫితర్ నాడు రెండు రకాలూ అనే విభాగాలతో కూడిన ఒక ప్రత్యేకమైన సలాత్ (ఇస్లామీయ ప్రార్థన) చేస్తారు. సాధారణంగా బహిరంగ స్థలంలో కానీ, భారీ హాలులో కానీ ఈ ప్రార్థన చేస్తారు. ఈ ప్రార్థనను కేవలం సమూహంగానే (జమాత్) చేస్తారు. రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనావరులైనవారు, సంపన్నులైనవారు రంజాన్ నెలలో 'జకాత్' అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని 'జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం

చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా ఇస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ 'జకాత్' ఉపయోగపడుతుంది. 'జకాత్' తో పాటు 'ఫిత్రా' దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడుపూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం మతం ఉద్బోధిస్తూవుంది. దీనినే 'ఫిత్రాదానం' అని పిలుస్తారు. ఉపవానవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా.. పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఫిత్రా దానంలో 250 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, 3.5 కేజీల డేట్స్, 1.75 కేజీల బార్లీ, 3.5 కేజీల రైసిన్ లను, ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ వంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీనివలన నర్వపాపాలు హరించబడి, పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం - ఉపవాస వ్రత నియమాన్ని పాటించే నమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి ' అని మహమ్మద్? అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ తెలిపారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రంజాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరిబయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్?గాహ్ లలో చేస్తారు.

అనంతరం ఒకరికొకరు ఈద్?ముబారక్ (శుభాకాంక్షలు) చెప్పుకుంటారు.

**మెట్ పల్లిలో ముస్తాబైన ఈద్గాలు, మసీదులు**

రంజాన్ పర్వదినం సందర్భంగా మెట్ పల్లిలో ఈద్గాలు, మసీదులు ముస్తాబయ్యాయి. పట్టణంలోని అన్ని ప్రధాన మసీదులతో పాటు పట్టణ శివారులోని వెంకట్రావుపేట వద్ద గల ఈద్గాను ముస్తాబు చేశారు. ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నారు. అనంతరం ఒకరినొకరు అలైబలై చెప్పుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అనంతరం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సామూహిక భోజనాలు నిర్వహిస్తారు.

**నెల రోజుల భక్తి.. ఏడాదంతా సూర్తి**

**...ముఫ్తి మొయిజ్ షాంజి, మత గురువు. మెట్ పల్లి.**

అత్యంత నియమ నిష్టలతో పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు చేపట్టి

షవ్వాల్ నెలవంక చూసిన తర్వాత ఈద్ ఉల్ ఫితర్ పండుగ జరుపుకుంటాం. పేదల ఆకలి బాధలు తెలుసుకొని ఈద్ నమాజ్ కు ముందే ప్రతి ఒక్కరు విధిగా ఫిత్రా, జకాత్ చెల్లించాలి. ఇదే పవిత్ర రంజాన్ మాసం ఆశయం. ప్రేమ, కరుణ, సోదరభావం, పరమత సహనం ఇస్లాం ముఖ్య ఉద్దేశం. రంజాన్ మాసమంత అనుక్షణం సర్వ మానవాళి సుఖ సంతోషాల కోసమే ప్రార్థిస్తాం. ఈ నెలలో నియమ నిష్టాలతో చేసిన ప్రార్థనలు తప్పకుండా నెరవేరుతుంది. ఇస్లాం మూల సిద్ధాంతాలు కలిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్ ఐదు అంశాలపై ఉన్నాయి. రంజాన్ నెలంతా శిక్షణ కాలం వంటిది. ఈ నెలలో దైవ ప్రార్థన, బీదలకు తనవంతు సాయం, ఇరుగుపొరుగు వారిని ప్రేమిస్తూ గడిపిన జీవన విధానం మిగిలిన 11 నెలలు పాటు ఆచరించాలని పవిత్ర ఖురాన్ లో అల్లాహ్ నిర్దేశించారు. అల్లాహ్ సూచించిన సన్మార్గంలో ముస్లింలందరు నడవాలి.

# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

మౌళిక వసతుల ఏర్పాటుపై,వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ,జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని,క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక,నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు,వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు,నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు.త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని,ఇటీవల సామాజిక మాధ్యమాల్లో,వార్తా పత్రికలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందుల గురించి వచ్చిన అంశాలను,వాటికి గల కారణాలు,ఆ సమస్యలను పరిష్కరించిన తీరు వివరాలను సీఎస్ అడిగి తెలుసు కున్నారు.ప్రతి జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను వరిష్కరించేందుకు అవనరమైన బృందాలను ఏర్పాటు చేయాలని,త్రాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని అన్నారు.పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు,టెయిల్ ఎండ్ ప్రాంతాలు త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని,పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సిఎస్ పేర్కొన్నారు.రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని,త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు.వానాకాలం 2023-24 కు సంబంధించి సీ.ఎం.ఆర్.రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని,భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని,ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని,సి.ఎం.ఆర్.రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని,ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,నాణ్యమైన

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటు వనులు నకాలంలో పూర్తి చేయాలని అన్నారు.త్రాగునీటి సౌకర్యం,నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం,అదనపు టాయిలెట్ల నిర్మాణం,తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని,క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని,ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని,ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు.వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని,అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని,బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని,వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని,ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలు అవసరమైన మేర అందుబాటు లో ఉంచామని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు హమాలీలను,రవాణా వ్యవస్థను సిద్ధం చేసుకున్నామని అన్నారు.పెద్దపల్లిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వడదెబ్బ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సహకార అధికారి శ్రీ మాల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న హనుమాన్ జయంతి కి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, మాలవిరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ రహీం తదితరులు పాల్గొన్నారు.

## గుడేటికాపు సంఘం నూతన కార్యవర్గం

రుద్రంగి, ఏప్రిల్ 10, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తూర్పూవాడ గూడేటికాపు సంఘం నూతన కార్యవర్గాన్ని స్వంత కుల సంఘ భవనంలో ఏన్నుకుంది. అధ్యక్షుడిగా అల్లూరి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గడ్డం నర్సారెడ్డి, కార్యదర్శులుగా బల్గం శ్రీదర్, ఎల్లాల నర్సారెడ్డి లు లాటరీ సిస్టం ద్వారా ఎంపికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉగాది పురస్కరించికొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాగే కుల సంఘ అభివృద్ధికి మా నూతన కార్యవర్గం పని చేస్తుందన్నారు. ఈ కారక్రమంలో గూడేటికాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

రుద్రంగి, ఏప్రిల్ 10, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రుద్రంగి మండల రైతు బంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కేసిరెడ్డి నర్సారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి లచ్చిరెడ్డి, నాగులపెల్లి సంతోష్, దాసరి గంగరాజం, లింగంపెల్లి నర్సయ్య తదితరులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరమార్శ

రుద్రంగి,ఏప్రిల్10,(ప్రజాకలం)ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కేశిరెడ్డి రాజవ్వ ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా రాజవ్వ కుటుంబ సభ్యులను బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరమార్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆయన వెంట మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, కేసిరెడ్డి నర్సారెడ్డి, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, అనిల్ గౌడ్,విజయ్ యాదవ్, తిరుపతి, సురేష్ తదితరులు ఉన్నారు.

## వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు పాలసీ కార్డులు అందజేత

మెట్ వల్లి, ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి) : పట్టణంలోని ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్, సంఘం మెట్పల్లి కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా పాలసీ పథకాన్ని సంఘం తరఫున అమలు చేయగా బుధవారం మెట్పల్లి కెమెరా క్లబ్ సంఘం పాలసీ కార్డులు అందించారు. అధ్యక్షులు ఎస్పి శ్రీధర్, ఉపాధ్యక్షుడు,పిట్ల ప్రసాద్, కోశాధికారి, చలివేరి మహేష్ గౌడ్ , గుజ్జేటి శ్రీనివాస్, అబ్దుల్ ఇలియాస్ ఐ ఎస్ జోగా జ్ఞానేశ్వర్, నవీన్, నితిన్, సంతోష్, అనిల్, అంజి, సభ్యులు పాల్గొన్నారు

# సామాజిక సేవ అభినందనీయం

### అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ - రెసిడెంట్ టీచర్స్ చలివేంద్రం ప్రారంభం

పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లాప్రతిని) సామాజిక సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి రెసిడెంట్స్ టీచర్స్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అయ్యప్ప టెంపుల్ వద్ద మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు.అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది పచ్చడి,భక్ష్యాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరూ వారి వారి సంఘాలకు అతీతంగా ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు.వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిమాణమన్నారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అధ్యక్ష, కార్యదర్శులు,కార్యవర్గాన్ని,అసోసియేషన్ సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు వి.హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్,కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి,కర్రె ప్రవీణ్,కనకయ్య,కిషన్ రెడ్డి,సంపత్ రెడ్డి,మెతుకు తిరుపతి,కర్నె రాజు,ఫణిందర్, సలహాదారులు చాట్ల ఆగయ్య,సీనియర్ సభ్యులు రాంరెడ్డి,జీవన్ రాజు,అల్లేంకి సత్యనారాయణ,జితేందర్ రెడ్డి,తాళ్ల నరేందర్,ఆరెపల్లి కుమారస్వామి,సభ్యులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదల నియంత్రణ పై అవగాహన

### - స్టేషన్ అగ్ని మాపక అధికారి దేవానంది శ్రీనివాస్

పెద్దపల్లి,ఏప్రిల్10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై తనిఖీలు నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు.జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీదేవి, లీలావతి,శ్రీనివాస నర్సింగ్ హోమ్,రాజరాజేశ్వర,బాలాజీ ఆసుపత్రి,సాయి పిల్లల ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి,అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధన మేరకు అందుబాటులో ఉంచుకోవాలని,అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై ఆసుపత్రుల సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. కొన్ని ఆసుపత్రుల్లో తగినన్ని అగ్నిమాపక సాధనాలు లేనందున త్వరగతిన సమకూర్చుకోవాలని స్టేషన్ అగ్ని మాపక అధికారి దేవానంది శ్రీనివాస్ ఆదేశాంచారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎం.ప్రవీణ్ కుమార్,ఎండీ.అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# నృత్య శిక్షణలో దేవా సేవలు అభినందనీయం

### ఉపాధ్యాయులకు ఉగాది పురస్కారాలు - ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్

పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రతీ ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంపిక చేసిన కొంతమందికి బిట్వీట్ డాన్స్ దేవా కళామండలి వారు అవార్డులను ప్రదానం చేస్తున్నారు.దీనీలో బాగంగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదర్శ యుపిఎస్ పాఠశాలలో బిట్వీట్ డాన్స్ దేవాకళా మండలి వారి ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్,ప్రిన్సిపాల్ సుజాత,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అకాడమి డాన్స్ మాస్టర్ పులిపాక దేవ ఉగాది పురస్కారాలను అదంజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య మాట్లాడుతూ నృత్య శిక్షణతో విద్యార్థులు చదువుతోపాటు ప్రతిరోజు ఇంటికి వెళ్లేటప్పుడు ఒక ఉత్సాహంగా ఉంచే విధంగా దోహతపడుతుందన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎంతో మంది విద్యార్థులకు డాన్స్ తో పాటు కూచిపూడి,భరత నాట్యం తదితర నృత్యాలను నేర్పుతూ వారిని ఉన్నత శిఖరానికి పంపించాలనే సంకల్పంతో డ్యాన్స్ మాస్టర్ దేవా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి ఫలితాలలో మధిర శ్రీచైతన్య విద్యార్థుల

# విజయ దుందుభి

మధిర, ఏప్రిల్ 10:( ప్రజా కలం ప్రతినిధి )

ఐ ఎన్ టీ ఎస్ ఓ ఫలితాల్లో మధిర పట్టణం లోని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ పరీక్షలో 231 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 174 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవెల్ లో మొదటి, రెండవ, నాలుగవ మరియు ఐదవ బహుమతులు సాధించారు, అంతేకాకుండా 33 మంది విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా బాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి పోటీ పరీక్షకు శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఐఎన్‌టిఎస్ ఓ లో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు 321 మంది విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ పరీక్షలో మొదటి బహుమతి ఎనిమిదవ తరగతి చదువుతున్న జంగాల యోగవర్ధన్ లెనోవో టాబ్ ను, రెండవ బహుమతి ఐదో తరగతి చదువుతున్న తూము లూరి చరణ్ స్మార్ట్ వాచ్, నాలుగవ బహుమతి తొమ్మిదవ తరగతి చదువుతున్న అన్నెపోగు శ్రీజశిత్ బోట్ బ్యాక్ పాక్, మరియు ఐదవ బహుమతి ఏడవ తరగతి చదువుతున్న దరిశెట్టి హేమచంద్ సాయి అందుకున్నారు. అంతే కాకుండా మిగిలిన విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజ్స్ తో పాటు, బంగారు పతకాలు మెరిట్ సర్టిఫికెట్స్‌సాధించారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలోభాగంగా పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ గూడేల్లి శ్రీనరేష్, సీ ఇన్చార్జ్ కేటిఆర్ , ప్రైమరీ ఇంచార్జ్ శేషు కుమారి తోట, విద్యార్థులు పాల్గొన్నారు.



## బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా కాయితి శంకర్ నియమాకం

రాయికల్,ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి) బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను నియమిస్తున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాయితి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లో వివిధ రంగాలలో ఎంతోమంది కృషి చేసినప్పటికీ వారికి సరియైన గుర్తింపు లభించడం లేదన్నారు. బహుజన సాహిత్య అకాడమీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వివిధ రంగాలలో సేవలు చేసిన వారికి అకాడమీ ద్వారా నేషనల్ అవార్డుతో సమాజంలో సరియైన గుర్తింపు లభిస్తుందన్నారు .తనమీద నమ్మకంతో నేషనల్ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా నియమించినందుకు బి.ఎస్ .ఏ నేషనల్ ప్రెసిడెంట్ నల్లా రాధాకృష్ణకు కాయితి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాయికల్ మండల వ్యవసాయ ఇన్పుట్ డీలర్ అవగాహన సదస్సు

రాయికల్,ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి మాట్లాడుతూ 75% జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు ఉన్నారని రైతుల పక్షాన ఆలోచించి నాణ్యతమైన విత్తనాలను తీసుకురావాలని విత్తన చట్టం ఎరువుల నియంత్రణ చట్టం ప్రతి

ఏవో పరిధిలో ఉంటుంది డీలర్స్ సంబంధించిన సీడ్స్ పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ స్టాక్ రిజిస్టర్లు షాపుల్లో తప్పనిసరిగా ఉపయోగించి ఏప్రిల్ ఒకటి నుండి మార్చి 31 వరకు స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలియజేశారు సంబంధించిన కంపెనీ యొక్క పిసిలు ఉంటేనే రైతులకు సరుకులు పంపిణీ చేయాలని పైన వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ రాయికల్ మండల డీలర్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యపై వినతిపత్రం ఇచ్చిన విద్యార్థిని

రాయికల్,ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం పద కొండవ వార్డులో తమ ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ లో మురికి తో నిండి దుర్గంధం వ్యాపిస్తుందని దానితో విష జ్వరలు తదితర అనారోగ్య ఇబ్బందులు తలెత్తుతున్నాయని విస్డం హైస్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న మనహ ముబిన్ అను విద్యార్థిని అతి చిన్న వయసులోనే సామాజిక స్పృహతో తమ సమస్యపై స్వహస్తాలతో వినతి పత్రం రాసి పురపాలక సంఘ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించింది తమ కాలనీలో డ్రైనేజీ సమస్య వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపింది దాంతో పాటు పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉందని నాలాంటి విద్యార్థులు కూడ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొంది అతి చిన్న వయసులోనే బాధ్యతయుతంతో సమస్య పై అవగాహన తో ఫిర్యాదు చేసిన విద్యార్థినిని పురపాలక సంఘం కమిషనర్ అభినందించారు ఇట్టి సమస్య అతి త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

ఎండపల్లి : ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో నిన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం ఆలయ ప్రధాన అర్చకులు అరుట్ల రంగాచారి పంచాంగ శ్రవణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సాన మారుతి ఉపాధ్యక్షులు గుండ గంగయ్య గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపెల్లి శంకరయ్య అమరగుండ సత్తయ్య భాష చిన్నయ్య బుర్ర నాగరాజు చీకటి మల్లయ్య రామగిరి బుజ్జవ్వ తదితరులు పాల్గొన్నారు

## కోడిపుంజులపల్లె ప్రాథమిక పాఠశాల లో ఫేర్వెల్ పార్టీ సంబరాలు

ఎండపల్లి : ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట మధిరె గ్రామం కోడిపుంజులపల్లె ప్రాథమిక పాఠశాల లో ఈరోజు పాఠశాల లో ఫేర్వెల్ పార్టీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాలోతు జ్యోతి ఉపాధ్యాయరాలు తాటికొండ అరుణ టీచర్ మరియు ఎస్ఎంసి చైర్మన్ మూల శ్రీనివాస్ మాజీ చైర్మన్ గుండ గంగయ్య మాజీ 11వ వార్డ్ నెంబర్ జక్కుల స్వామి గర్వంద అంజయ్య జక్కుల కొమురవ్వ మామిడి పెల్లి రాజేశ్వరి మరియు విద్యార్థినీ విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## కోడిపుంజులపల్లె అంగన్ వాడి సెంటర్ లో ఈసిసి డే దినోత్సవం

ఎండపల్లి : ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట మదిరె గ్రామం కోడిపుంజులపల్లె అంగన్ వాడి సెంటర్ లో ఈసిసి డే దినోత్సవం ఈరోజు అంగన్ వాడి సెంటర్లో సంబరాలు చేసుకున్నారని అంగన్ వాడి టీచర్ కొప్పుల పుష్పలత తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఆయా చీకటి శ్యామల మరియు పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారని అంగన్ వాడి టీచర్ కొప్పుల పుష్పలత తెలిపారు

## అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా అధ్యక్షునిగా సాగర్



పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అఖిల భారత యాదవ మహాసభ యువత విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా పెద్దపల్లి మండలం పాలితం గ్రామానికి చెందిన అట్ల సాగర్ యాదవ్ ను నియమించినట్లు యువత రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్ తెలిపారు. ఈమేరకు నియామక పత్రం విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఓదెల జడ్పీటిసి గంట రాములు యాదవ్ సాగర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ ను పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సందనవేణ సునీత రాజేందర్,మేకల మల్లేశం,మారం తిరుపతియాదవ్, పెగడ రవేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

ఎండపల్లి : ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిది )జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో 26 ఆవులకు మరియు ఎడ్లకు 94 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు వెల్గటూర్ మండల కేంద్రంలో 43 ఆవులు మరియు ఎడ్లకు 64 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ ఏ రామ్ కుమార్ జి నవీన్ కె నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు అని పశువైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు.

## రంజాన్ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ వేణు

వైరా ఏప్రిల్ 10 (ప్రజాకలం న్యూస్) నేడు జరగనున్న పవిత్ర రంజాన్ సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని రిజర్వాయర్ సమీపంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం గురించి వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ సమీపంలోని ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వేణు ఆ ప్రాంతాన్ని మొత్తం శుభ్రం చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముస్లిం సోదరులు సంతోషంతో రంజాన్ పండుగను జరుపుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు పై అవగాహన

మధిర ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మండల పరిధిలోని మాహాదేవపురం, ఇల్లూరు గ్రామాలలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఉపాధి పనులు నిర్వహిస్తున్న వారికి మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో , దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రలోభాలకు గురిచేయడం, ఓటర్కు నగదు పంపిణీ తదితర విషయాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ఎలాగో వివరించారు. వృద్ధులు వికలాంగులకు సంబంధించి ప్రత్యేకంగా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

మధిర ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) తోర్లపాడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ హాజరై ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్ణాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య తొండల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సాయి పురం గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి తోర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాసిబొయిన శ్రీనివాసరావు షేక్ ఖన్నం సాహెబ్ షేక్ ఉద్దండు సాహెబ్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోట డేవిడ్ మాగం ప్రసాద్ షేక్ బికార్ సాహెబ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాశీబోయిన లక్ష్మణ్ కాశి బోయిన నాని బొబ్బిలి వీర వెంకయ్య వేల్పుల సాంబయ్య వేల్పుల సత్యం కాశి బోయిన శేషు బొబ్బిల వీర వెంకయ్య యూత్ నాయకులు వేల్పుల ప్రవీణ్ సీతయ్య బాబు సురేష్ నరేష్ సురేష్ రాంబాబు వెంకటేష్ గోపి దాసు శివ నాగేష్ కాశ్మీర్ నరసింహారావు కాశిబోయిన మధుబాబు రామకృష్ణ నాగుల్ మీరా నాగుల్ భాష తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు

## జీళ్ళచెరువు గ్రామంలో అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు..

పాలేరు ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని బుధవారం జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఈ నెల 14 ,15 ,16 తేదీల్లో కూసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో నిర్వహించనున్నట్లు జీళ్ళచేర్వు గ్రామ పొంగులేటి యువసేన కమిటీ నిర్వాహకులు ముద్ర బోయిన సత్యనారాయణ, అయిత గాని నాగేశ్వరరావు, మొక్క ఉపేందర్, మద్దెల ఉపేందర్, కొండ శ్రీనివాసరావు బుధవారం విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలో పాల్గొని గెలిచిన కబడ్డీ క్రీడాకారులకు జట్లకు బహుమతుల ప్రదానం చేయనున్నారు. మొదటి బహుమతి 40,000 /-రూ, రెండవ బహుమతి 30,000 /-రూ ,మూడవ బహుమతి 20,0000 /-రూ , నాలుగవ బహుమతి 15,000 /-రూ , ఐదవ బహుమతి 10,000 /-రూ , ఆరవ బహుమతి 5,000 /-రూ రూపాయలను అందించనున్నట్లు వారు తెలిపారు పాల్గొనదల్సిన జట్లు ఎంట్రీ ఫీజుగా 500 /- రూపాయలు కమిటీకి ఏప్రిల్ 13సాయంత్రం 5 గంటల వరకు అందించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కబడ్డీ పోటీలు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య జరగనున్నాయి. పోటీలో పాల్గొనే జట్లకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు .ఏదైనా ఇతర సమాచారం కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చు అని తెలిపారు ..84658670630,9966888417, 9848848567, 8466843385,8142773921 ఈ కార్యక్రమంలో గోపి లక్ష్మయ్య, అయిత గాని రంగయ్య, పెండ్ర అంజయ్య, కాసాని వెంకన్న, కత్తి వెంకన్న, తమ్మరబోయిన లక్ష్మయ్య, అయిత గాని ప్రభాకర్, తమ్మరబోయిన లక్ష్మయ్య, అయిత గాని నాగరాజు, అయితగాని సైదులు, గోపి రాములు గుండె పొంగు వెంకన్న, అంబాల లక్ష్మీనారాయణ,, గోపి రవి, గోపి సింహాద్రి, కత్తి ప్రసాదు, గోపి రాంబాబు, సురభి మల్సూరు, అంబాల నాగేశ్వరరావు, కత్తి శామ్ , మండవ వీరబాబు, మొక్క రాము, బాల బోయిన గోపయ్య, అయిత గాని నరసింహ రావు, గుమ్మి డెలి వీరబాబు, ప్రసాద్, జీళ్ళచేర్వు గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు నామ రంజాన్ శుభాకాంక్షలు

### ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

### పంటలు సమృద్ధిగా పండి, రైతులు ఆనందంగా జీవించాలి

### రంజాన్‌తో అద్భుత సందేశం

### బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం,ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్) ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ ( ఈద్ - ఉల్ - ఫితర్ ) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచి, సర్వ పాపాలు తొలగిపోయేలా చేస్తుందని నమ్ముతారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, పరోకారం, సోదరతత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్ -ఉల్ -ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి నంతోషంగా జరుపు కోవాలన్నారు.అల్లా దీవెనలతో తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.మంచి వర్షాలు పడి, రైతులు సమృద్ధిగా పంటలు పండేలా వారిని ఆశీర్వదించాలని నామ ఆకాంక్షించారు. అల్లా అందరి జీవితాల్లో ఆనందాలు నింపి,వారి ఆశలు నెరవేర్చాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఓ అద్భుత ప్రయాణమని, అందులో ఈద్ - ఉల్ - ఫితర్ ఓ అద్భుత ఘట్టమన్నారు. రంజాన్ అంటే క్షమాపణ కోరడానికి మరో అవకాశమన్నారు. అల్లా ఆశీస్సులు ,అనుగ్రహం ఎల్లవేళలా సదా అందరిపై ఉండి , ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి శాంతి,శ్రేయస్సును ప్రసాదించాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తి అల్లా ఇవ్వాలని అన్నారు. ప్రేమ,దయ,సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసమని నామ అన్నారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు , నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కోసం మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత దానం చేయడం ద్వారా ముక్తి ,శుభ ఫలితాలు లభిస్తాయని పవిత్ర ఖురాన్ స్పష్టం చేస్తుందని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, చదవాలని, వినాలని నామ అన్నారు. అల్లాపై విశ్వాసం ఉంచి,స్వచ్ఛమైన మనసుతో ఉపవాసం చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యం ఫలిస్తుందనే విశ్వాసం ఉందని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని విధాలా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. వారికి అల్లా అన్ని విధాలా అండగా ఉండి, వారిని ముందుకు నడిపించాలన్నారు. పవిత్ర రంజాన్ పండుగ వెనుక అద్భుతమైన సందేశం దాగి ఉందని అన్నారు. ప్రపంచ మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉందన్నారు. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందన్నారు. ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమవు తాయని చెప్పారు. పవిత్ర గ్రంధమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవిం చిందన్నారు. అందుకే ఈ మాసమంటే ముస్లింలకు అత్యంత ప్రవిత్రమైనదిగా భావిస్తారని అన్నారు. దివ్య ఖురాన్ మానవుడు ఎలా బతకాలి? ఎలా బతకవద్దనే విషయాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. వరాల మాసంగా రంజాన్‌ను పేర్కొంటారని, జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతత ఇచ్చేదే రంజాన్ అని అన్నారు. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది రంజాన్ నెల అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రంజాన్ పర్వదినం ముస్లింలకు శుభవేళ..

### - మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ

మెట్ పల్లి, ఏప్రిల్ 10(ప్రజా కలం ప్రతినిధి) : రంజాన్ పర్వదినం అంటే ముస్లిం మైనారిటీలకు శుభవేళ అని మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ అన్నారు. బుధవారం మెట్ పల్లి ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మన జీవన స్రవంతిలో భాగమైమన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందన్నారు. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుందని, ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని అన్నారు.

## జమలాపురం వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న మల్లు నందిని విక్రమార్క

మధిర ఏప్రిల్ 10 ( ప్రజా కలం ప్రతినిధి ) శ్రీ క్రోధి నామ ఉగాది సందర్భంగా మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఎరుపాలెం మండలం జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు రంగా శ్రీనివాసరావు రూప దంపతులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

పాలేరు ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్) పాలేరు బుధవారం రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మధిర ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి ) ముస్లిం సోదరులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో నంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.

## ముస్లింలకు రంజాన్ సరుకులు పంపిణీ చేసిన అంజన్న..

పాలేరు ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని బుధవారం జీళ్ళచెరువు గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో "పెండ్ర గోపాల్" చేయూత ట్రస్ట్ సౌజన్యంతో సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య స్వంత ఖర్చులతో ముస్లీం, మైనార్టీ సోదరులకు రంజాన్ సరుకులను వితరణ చేయగా, గ్రామస్థులు అందజేశారు. గ్రామంలో నివాసం ఉండే 10కుటుంబాల వారికి సరుకుల ప్యాకెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీం, మైనార్టీ సోదరులు సంతోషాల నడుమ పండుగ చేసుకోవాలని అందరికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా, గ్రామ ప్రజలను అల్లా చల్లగా చూడాలని కోరారు. మా నాన్న నాకిచ్చిన స్ఫూర్తితో పేదలకు, ప్రజలకు సేవ చేయలనే లక్ష్యంతో చేతనైనంత సహాయం అందజేస్తున్నానని, ఇంకా మరింత కాలం పాటు సేవ చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శరీర అవయవాలు దానానికి ముందుకు వచ్చిన బచ్చమ్మ..

**- మెడికల్ కళాశాలకు మరణానంతరం శరీరదానం**

**- దానానికి అంగీకార పత్రం అందజేత**

ఏప్రిల్ 10, మహబూబాబాద్ జిల్లా ప్రజా కలం ప్రతినిధి మరణానంతరం తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని ముందుకు వచ్చి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది ఆమె.., మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మ మరణానంతరం తన పార్థీవదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ముందుకు వచ్చింది.. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఉపయోగపడేందుకు తన మృతదేహం ఉపయోగపడుతుందని తెలుసుకున్న బచ్చమ్మ అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరణానంతరం నేత్రాలు, శరీరం , బ్రెయిన్ డెత్ అయిన వారి నుంచి అవయవాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో అవగాహన పెంచుకుని ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. బచ్చమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని,అందుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగి బాదె వెంకన్న,దాత కుటుంబ సభ్యులు గుంటి శశిరేఖ, సురేష్, శ్రీహరి, గజ్జెల కళ్యాణ్, చెల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేటకు భారీగా నిధులు ఉన్నాయి

## ఉపయోగించుకోండి...

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది..**

ఏప్రిల్ 10, నర్సంపేట ప్రజా కళా ప్రతినిధి బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరికీ "శ్రీక్రోధి నామ సంవత్సర" శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కొత్త సంవత్సరంలో అభివృద్ధి బ్రహ్మాండంగా ముందుకు పోవాలి. గత 5 ఎండ్లలో వరంగల్ జిల్లాలోనే అభివృద్ధి పథంలో నర్సంపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉంది. వాటికి సంబంధించిన అన్ని వర్గాల్లో శాఖలపరంగా ముక్యంగా ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిధులను గతంలోనే మంజూరు చేయించి, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తవడం జరిగింది.ప్రస్తుతం ఆ నిధులన్నీ అందుబాటులో ఉన్నాయి. వాటిని ల్యాప్స్ కాకుండా, తిరిగి వెనుకకు పోకుండా సకాలంలో సద్వినియోగపర్చుకోవాలి.. వాటి విషయమై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో

సమీక్ష నిర్వహించాలి. అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తగు చర్యలు వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది కోరుతున్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం చాలావరకు అభివృద్ధి పనులు ప్రారంభమై వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పలు గ్రాంట్ (సీర్ , ఎం ఆర్ ఆర్ , పీఎంజేజీ , ల ద్వారా అనేక నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగింది, ఆ పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. త్వరగా పూర్తి చేయాలి ప్రతీ మండలం, ప్రతీ గ్రామం, ప్రతీ తండ, ప్రతీ పల్లె అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నీ-నా బేధం లేకుండా నియోజకవర్గంలో టెండర్ల ప్రక్రియ ముగించుకొని అందుబాటులో ఉన్నటువంటి ముఖ్యంగా రోడ్ల నిర్మాణ పనులు గూర్చి మాత్రమే నేటి పాత్రికేయ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది.రోడ్డు రవాణా రంగంలో పెండింగ్ లో ఉన్న పనులను కొత్త ప్రభుత్వం, కొత్త ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాము. కేవలం నల్లబెల్లి మండలంలోనే 14 బీట్ రోడ్లను ప్రారంభించాల్సి ఉంది, ఇంకా ఎందుకు చేయలేదో బదులు చెప్పాలి.. మాజీ ఎమ్మెల్యే అన్నారు నర్సంపేట నియోజకవర్గంలో జీవో నెంబర్ 447 అనుసరించి సీర్ గ్రాంట్ ద్వారా 23 కోట్ల రూపాయల నిధులతో 18 రోడ్లు మంజూరయ్యాయి. జీవో 396 అనుసరించి 40 కోట్ల 13 లక్షలు రూపాయల నిధులతో 13 రోడ్లతో పాటు 3 బ్రిడ్జిలు కూడా మంజూరయ్యాయి. జీవో నెంబర్ 260 అనుసరించి 36 కోట్ల 56 లక్షల రూపాయల నిధులతో 25 %దీ% రోడ్లు మంజూరయ్యాయి.జీవో నెంబర్ 242 అనుసరించి 37 కోట్ల 42 లక్షల రూపాయలతో 24 బీట్ రోడ్లు మంజూరయ్యాయి. కేవలం మంజూరు మాత్రమే కాదు, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయడం జరిగింది, మెజారిటీ పనులకు అగ్రిమెంట్ ప్రక్రియ కూడా ముగిసింది. ఈ పనులను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రధానంగా రవాణా రంగంలో ఇరిగేషన్ శాఖ కింద మంజూరైన 43 కోట్ల 46 లక్షల నిధులను ఇటీవలే రద్దు చేసినట్లు పలు వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. పీఎంజేజీ గ్రాంట్ కింద మంజూరై, కాంట్రాక్టర్లు, టెండర్లు ప్రక్రియ పూర్తైన 24 కోట్ల రూపాయల పనులను ఇటీవలే రద్దు చేశారు. నియోజకవర్గంలో 200 కోట్ల 51 లక్ష విలువైన పనులకు టెండర్లయి, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తిచేసుకుని, పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు, ప్రస్తుతం ఎక్కడా కూడా పనిచేస్తున్నట్లు దాఖలాలు లేవు. గతంలో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సిసి, బిటి, ఇతర అభివృద్ధి పనుల విపరీతంగా కొనసాగేవి, కానీ ప్రస్తుతం ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కనబడం లేదు. బ్రిడ్జిలను మినహాయించుకొని మొత్తం 80 బిటి రోడ్లు, అంటే 160 గ్రామాలను అనుసంధానం చేసే రోడ్ల నిర్మాణ పనులు ఎందుకు చేయడం లేదు. మొత్తం 165 కి.మీ. నిడివి గల బిటి రోడ్లను ప్రారంభించే దశలో ప్రస్తుతం ఉన్నాయి. ఎందుకు ఇప్పటివరకు ప్రారంభించట్లేదు, ఎందుకు వీటి విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు సమీక్ష నిర్వహించట్లేదు అని మేము ప్రశ్నిస్తున్నాము..అసలు ఈ అభివృద్ధి పనుల పట్ల స్థానిక ఎమ్మెల్యే కు పట్టింపు ఉందా? లేదా సమాధానం చెప్పాలి ఈ పనులన్నీ కూడా స్థానిక గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి మేరకు, డిమాండ్ మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు తీసుకురావడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు పోయినయ్.. పార్లమెంట్ ఎన్నికలు వచ్చినయ్.. కానీ ఒక్క అభివృద్ధి పనైనా అయ్యిందా? గతంలో మంజూరై కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు... తక్షణమే పనులను ప్రారంభించాలని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆన్ గోయింగ్ పనులు జరగడానికి అనుకూలమైన కాలం ఈ ఎండాకాలం, కానీ పనులు ఎందుకు ఆగాయి? ఎవరు ఆపారు? 80 బిటి రోడ్లతో అనుసంధానం కాబడుతున్న గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.. ఈ నెల 12, 13 తేదీల్లో రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో, ఎన్నికల కోడ్ ను గౌరవిస్తూ, పూలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నాను. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్. చైర్మన్, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ లో టెట్, డీఎస్సీ పై విశిష్ట స్పందన

**- అందుబాటులోకి వచ్చిన శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ మొబైల్ యాప్**

**- గవర్నమెంట్ టీచర్లకు ప్రత్యేక ఆఫర్లు**

ఖమ్మం ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ బుక్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో టెట్ , డీఎస్సీ కాంపిటేషన్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వారికి కావల్సిన మెలకువలు ఈజీ మెథడు పోటీ పరీక్షల్లో మరింత అవగాహన కల్పించారు . అలాగే శ్రీ అనూ పబ్లికేషన్స్ కాంపిటీషన్ మొబైల్ యాప్ ను ఉచితంగా అందించారు . సిలబస్ ఆధారిత పుస్తకాలను ముద్రించి పోటీపరీక్షలలో ప్రత్యేకంగా 2006 నుండి ఇప్పటి వరకు చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని అన్నారు . 3rd to 8th- లెవెల్ 9th &10th – స్కూల్ బుక్స్ ఆధారంగా రూపొందించడం జరిగిందని ,04-03-2024 తేదీన ప్రకటించిన సిలబస్ ప్రకారంగా రూపొందించిన ఏకైక పుస్తకామని అన్నారు . ప్రతి అభ్యర్థి అను పబ్లికేషన్స్ వారి ఆఫర్లు ఇస్తున్న ఈ పుస్తకాలను కొని ఎగ్జామ్ కి ప్రిపేర్ కావాల్సిందిగా డైరెక్టర్ మరియు ఎస్ జి టి అండ్ ఎస్ ఏ టాపర్ శివయ్య పొన్నగంటి కోరారు . తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అను పబ్లికేషన్ బుక్స్ లో టెట్ , డీఎస్సీ పై విశిష్ట స్పందన లభించిందని ఎగ్జామ్స్ ప్రిపేర్ అయి ప్రతి ఒక్కరూ మరియు టీచర్లు కూడా ఎక్కువగా ఆదరిస్తున్నారని ఖమ్మం జిల్లాలో తిరుమల బుక్ స్టాల్ లో అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు . బుక్స్ తీసుకున్న ప్రతి ఒక్కరికి ఫ్రీ గా మొబైల్ యాప్ కూడా ఉచితంగా అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు . కావున ప్రతి ఒక్కరూ ఈ ఆఫర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడీ మూడోసారి అధికారం చేపట్టటం ఖాయం

**- ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్**

వైరా ఏప్రిల్ 10 (ప్రజాకలం న్యూస్) వైరా నియోజకవర్గం కొనిజర్ల వైరా మండలాల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలోఎంపీ అభ్యర్థి వినోదరావుకు బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో ఎంపీ అభ్యర్థి వినోద రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఎంపీ అభ్యర్థి వినోద రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి ప్రధాని మోడీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. ఖమ్మం జిల్లా ఎంపీగా తనను గెలిపించి పార్లమెంటుకి పంపిస్తే జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా నని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పథకాలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక మొత్తంలో బిజెపి ఎంపీ సీట్లు ఖాయమన్నారు. ఉపాధి హామీ పని కూలీలకు సరైన వసతులు కల్పించకుండా ఇబ్బందుల గురి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రాథోడ్, బండారు నరేష్, ఏలే భద్రయ్య, మనుబోలు వెంకటకృష్ణ, పాపకంటి నరేష్, ఓర్సు శ్రీను, మెరుగు ముత్తయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పెళ్లిరోజు వేడుకలు

**- రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన పట్టణ అధ్యక్షులు మైస సురేష్**

ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పెళ్లిరోజు వేడుకలను వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మల్లీశ్వరి దంపతుల 35వ పెళ్లిరోజు సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని ఆఖేరు ఒడ్డున ఉన్న శ్రీ రాజ రాజేశ్వర ఆలయంలో పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మెట సుదీర్,తుమ్మల రవిందర్,మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి,ఆసుపత్రి సూపరిండెంట్ నరసింహ స్వామి,సివిల్ సర్జన్ డాక్టర్ విజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లమనేని కమలాకర్ రావు,మాజీ వార్డు సభ్యులు సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత యాకాంతం, నాయకులు ఐత సుధాకర్,జన్ను భిక్షవతి,చింత మురళి,హన్మకొండ సుధాకర్,మహ్మద్ అన్వర్, రామగిరి వంశీ,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఉపాధ్యాయురాలి ఆత్మహత్యాయత్నం

**- తోటి ఉపాధ్యాయుడి వేధింపులే కారణం**

ఏప్రిల్ 10, నర్సంపేట ప్రజాకలం : తోటి ఉపాధ్యాయుడి వేధింపులు తట్టుకోలేక ఓ ఉపాధ్యాయురాలు ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఖానాపూర్ మండలం బుధరావుపేట మోడల్ స్కూల్ లో చోటు చేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం... ఖానాపూరం మండలం బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ లో హారిక సైన్స్ టీచర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తుంది. ఈ క్రమంలో ఇదే పాఠశాలలో పనిచేస్తున్న దామెర రాజేందర్ అనే ఉపాధ్యాయుడు గత కొన్ని ఏండ్లుగా వేధింపులకు పాల్పడుతున్నట్లు హారిక ఆరోపించారు. ఇతనితో పాటుగా మరికొందరు నిత్యం అవమానించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. క్లాస్ చెప్పే క్రమంలోనూ, ల్యాబ్ కి వెళ్లే క్రమంలోనూ ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు సైతం చేసినట్లు స్పష్టం చేశారు. అనంతరం ఉన్నతాధికారులు వేరే మండలానికి డిప్యూటేషన్ పై పంపించారన్నారు. ఏడాది ముగియ గానే మళ్లీ ఇదే పాఠశాలకు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదు చేశామన్న అక్కసుతో ఇద్దరు ముగ్గురిని మరింత వేధింపులకు గురి చేయడం మొదలు పెట్టినట్లు తెలిపారు. గతంలో చేసిన ఫిర్యాదుపై విచారణ అనంతరం ప్రిన్సిపాల్ గా ఉన్న దామెర రాజేందర్ ని తప్పించి మరొకరికి బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. ఇది మనసులో పెట్టుకుని క్లాస్ లో ఉన్నప్పుడు ఫోటోలు తీసి ఉన్నతాధికారులకు, సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రస్తుత ప్రిన్సిపాల్ హరికను వివరణ లెటర్ ఇవ్వాలని కోరడంతో మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలోనే ఆల్ ఔట్ లిక్విడ్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే స్పందించిన తోటి ఉపాధ్యాయులు హరికను నర్సంపేటలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు.

**ప్రిన్సిపాల్ వివరణ..**

బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో ఫోటోలు తీసిన ఘటన చాలా బాధాకరం. ఇది పాఠశాల పేరును దెబ్బ తీస్తుంది. పాఠశాలలో మహిళా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. మార్చి 16న నేను ప్రిన్సిపల్ గా ఛార్జ్ తీసుకున్నాను. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు కోసం ఆ రోజు ఖానాపూరం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. దానికి హాజరయ్యాను. ఈ సమయంలోనే ఈ ఘటన జరిగినట్లు నా దృష్టికి వచ్చింది. గత ప్రిన్సిపాల్ పై ఫిర్యాదు చేసిన వారిలో హారిక కూడా ఒకరు. అయితే ఫోటోలు ఎవరు తీశారన్న దానిపై స్పష్టత లేదు. బయట వ్యక్తులకు పాఠశాలలోకి అనుమతి అయితే ఉండదు. ఉన్నతాధికారులు విచారణ చేయాలి. పాఠశాల పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. ఒక రెగ్యులర్ ప్రిన్సిపల్ ని అయినా పంపాలి లేదా అందరిని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలలకు పంపాలని ఉన్నతాధికారులను కోరుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

### నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల

## పిఆర్‌సి విడుదల చేయాలి

**- మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు ప్రకటించాలి**

**- ఎన్ హెచ్ ఎమ్ ఆల్ క్యాడర్స్ రాష్ట్ర కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా**

ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్) నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులందరికీ ఫిబ్రవరి 2024 నెల వేతనము ప్రభుత్వం అకౌంట్లో 08-04-2024 క్రెడిట్ చేయడం జరిగింది. 7 నెలలు పి.ఆర్.సి. ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని, మార్చి 2024 వేతనం పెండింగ్లో ఉంది. మార్చి వేతనం కూడా త్వరలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాడం జరిగింది. 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నానము. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఏఐటీయూసీ నాయకుడు మరియు ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.

## అత్యవసర అంబులెన్స్ 108 వాహనాల తనిఖీ

**-ఎండ తీవ్రతని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తం గా ఉండాలి**

**-అంబులెన్సు సేవల ప్రత్యేక అధికారి**

ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అత్యవసర అంబులెన్స్ 108 వాహనాల్లోని పరికరాలు మందులు రికార్డు లను పరిశీంచిన అంబులెన్సు నిర్వహన ప్రత్యేక అధికారి.వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచిస్తు సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యకం చేస్తూ సిబ్బంది ఎల్లప్పుడూ విధుల పట్ల అప్రమత్తతో ఉండాలని తగు సూచనలు సలహాలు అందించారు. ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతుండడం వల్ల దాని వలన వచ్చే వడదెబ్బను దృష్టిలో పెట్టుకొని తగిన సూచనలు తెలిపారు మరియు ప్రజలు ఈ యొక్క 108 సేవలను ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమం లో ఆపరేషన్ ఎక్సక్యూటివ్ రాము మరియు వాహనాల సిబ్బంది ఈఎంటి నాగరాజు, పైలెట్ రాజు పాల్గొన్నారు.

## వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏమ్మార్వో, కమిషనర్

**- రైతులు వినియోగకేంద్రన్ని సధ్వినియోగం చేసుకోవాలి**

**- ఏమ్మార్వో విజయ్ సాగర్ కమిషనర్ జోనా**

ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పురపాలక సంఘ కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం(పి ఏ సి యస్) వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కేంద్రాన్ని వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇ. జోనాతో కలిసి వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎవరు కూడా ఇబ్బందులు రాకుండా సజావుగా ధ్యానంను కొనుగోలు చేయడం జరుగుతుంది అని రైతులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో(పి ఏ సి యస్) పి.ఏ.సి.యస్. సి.ఓ వెంకన్న , వ్యవసాయ అసిస్టెంట్ అధికారి మౌనిక, రైతులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్ఆర్పియస్ జాతీయ నాయకులు

## తిప్పారపు లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

**- యస్ సి వర్గీకరణ ఉద్యమంలో లక్ష్మణ్ చేసిన సేవలు అమోఘం**

**- ఎమ్ ఆర్ పి యస్, ఎమ్ యస్ పి**

**వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

(వరంగల్/వర్ధన్నపేట) ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి:

సామాజిక పరివర్తకులు.మాధిగ దండోరా వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 23 సం.లుగా ఎమ్ ఆర్ పి యస్ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ,అన్న మంద కృష్ణకి అత్యంత సన్నిహితుడిగా నమ్మకస్తుడిగా.. అగ్రభాగంలో కొనసాగుతున్న ఎమ్ ఆర్ పి యస్ జాతీయ నాయకులు.ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్య వేదిక కో-ఆర్డినేటర్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నకి ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా పక్షాన హార్దికజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిర్ర మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్

Symphony®
Thinking of Tomorrow

# ఇండియాలో నెంబర్ 1 కూలర్ సింఫనీ !*

Storm C 100XL
MRP (1N) : ~~₹16,499/-~~
Offer Price (1N) : ₹14,491/-

Winter 80 XLi
MRP (1N) : ~~₹17,499/-~~
Offer Price (1N) : ₹13,991/-

Sumo 115XL
MRP (1N) : ~~₹18,999/-~~
Offer Price (1N) : ₹15,991/-

**80+ సంవత్సరాల** చల్లదనపు అనుభవం

**60+దేశాల్లో** సేవలు అందించబడ్డాయి

**25 మిలియన్ల+** సంతోషపడిన కష్టమర్లు

*జులై '22 – జూన్ '23 మెట్రిక్స్ రిసెర్చ్ రిపోర్ట్ ఆధారంగా **అన్ని పన్నులతో కూడిన MRP

www.symphonylimited.com

కస్టమర్ కేర్
symphonylimited.com/care | Call: 079-35235235 / 9510976161 | WhatsApp: 9510976161

ఇక్కడ షాపింగ్ చేయండి

Available at all leading outlets &.

Symphony e-Shop shop.symphonylimited.com | BAJAJ ELECTRONICS | SONOVISION | Reliance digital | croma A TATA Enterprise | vijay sales www.vijaysales.com | Pai INTERNATIONAL | IBO | amazon | Flipkart

For Trade Enquiries and More Details, Contact : 7227054733, Mahabubnagar : 9395384899, Nalgonda, Medak : 6353700667

# ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత హోదా

విజయవాడ : ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఏపీలో ఓ అధికారికి ఐఏఎస్ హోదా కట్టబెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలు చర్చనీయాంశంగా మారాయి. ఏపీ సిఎంఓలో ముఖ్యకార్యదర్శి హోదాలో ఉన్న ధనుంజయ్ రెడ్డి ఓఎస్డీ గా పనిచేస్తున్న అధికారిణికి ఇటీవల ఏపీ టిడ్కో జనరల్ మేనేజర్ గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఆరా తీసిన ఉద్యోగులు అసలు విషయం తెలిసి అవాక్కయ్యారు. 2023 స్టేట్ క్యాడర్ సర్వీస్‌లో భాగంగా సిఎం ముఖ్యకార్యదర్శి వద్ద ఓఎస్‌డిగా పనిచేసే అధికారిణి ఐఏఎస్ హోదా కల్పించే లక్ష్యంతో ఆమెకు అదనపు పోస్టింగ్ ఇచ్చినట్టు ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా జీవో విడుదల చేసి ఆ హోదా మాటున కన్ఫర్డ్ హోదా కోసం దరఖాస్తు చేసినట్టు ఆరోపిస్తున్నారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న మాధురి గత కొన్నేళ్లుగా సిఎంఓలో ఓఎస్డీ హోదాలో పనిచేస్తున్నారు. 2022కోటాలో భాగంగా 2023లో సిఎంఓలో ఓఎస్డీగా పనిచేసిన నీలకంఠారెడ్డికి ఐఏఎస్ హోదా లభించింది. 2023కోటాలో జి.మాధురి పేరును రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీకి సిఫార్సు చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎన్నికల కోడ్ రావడానికి ముందే మార్చి 7నాటికి ఈ జాబితాను యూపీఎస్సీకి పంపినట్టు చెబుతున్నారు. స్టేట్ క్యాడర్ సర్వీస్ కన్ఫర్డ్ హోదాకు దరఖాస్తు చేయాలంటే దరఖాస్తుదారులు కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉండాలి. సాధారణంగా స్టేట్ ఆడిట్ విభాగం ప్రాధాన్య ఉద్యోగాల జాబితాలోకి రాదని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓఎస్డీ హోదా మాత్రమే కన్ఫర్డ్ హోదా దరఖాస్తు చేసుకోడానికి అర్హతగా సరిపోవనే ఉద్దేశంతో ఏదొక కీలక పోస్టును కూడా వారికి కేటాయిస్తున్నారు. సిఎంఓలో విధులు నిర్వర్తిస్తూనే అదనపు పోస్టులో కొనసాగినట్టు కాగితాలపై సిఫార్సు చేస్తున్నారు. వాటి ఆధారంగా దరఖాస్తు చేస్తున్నారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో హోదాలో ఉన్న మాధురిని ఏపీ టిడ్కో జిఎంగా నియమిస్తున్నట్లు ఫిబ్రవరి 29వ తేదీన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ ఉత్తర్వులు జారీ చేశారు. గత ఐదేళ్లుగా ఏపీ టిడ్కో ఎలాంటి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టకపోయినా టిడ్కోలో మాధురికి పోస్టింగ్ ఇవ్వడం కేవలం కన్ఫర్డ్ హోదా కోసమేనని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. పట్టణ గృహనిర్మాణం గురించి తెలుసుకునేందుకు జిఎం గా పనిచేసే అవకాశం కల్పించాలని ఫిబ్రవరి 26న ఆమె విజ్ఞప్తి చేయగానే అదే రోజు టిడ్కో ఎండీ అంగీకారం తెలుపుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. మూడ్రోజుల్లోనే జీవో జారీ అయ్యింది. సిఎం ముఖ్య కార్యదర్శి వద్ద ఓఎస్డీ హోదాలో పనిచేసే అధికారిణికి టిడ్కో జిఎంగా అదనపు పోస్టింగ్ ఇవ్వడంపై ఉద్యోగులు ఆరా తీయడంతో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. ఆమెకు ఐఏఎస్ హోదా కట్టబెట్టే ప్రయత్నాల్లో భాగంగానే జీవోలో జారీ చేయడం, యూపీఎస్సీకి సిఫార్సు చేయడం ఆగమేఘాలపై నడిచినట్టు తెలుస్తోంది. కన్ఫర్డ్ జాబితాలో గత ఏడాది ఐఏఎస్ హోదా పొందిన నీలకంఠారెడ్డి, పులివెందుల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ అనిల్ రెడ్డిలకు అవకాశం కల్పించారు. తాజాగా జి.మాధురి రెడ్డిని కూడా ఐఏఎస్‌గా చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో రెవిన్యూయేతర విభాగాల్లో అన్ని విభాగాలకు సమాన అవకాశాలు కల్పించాల్సి ఉండగా స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇద్దరికి ఐఏఎస్ హోదా కల్పించడంపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. సిఎంఓకు రాకముందు ఓఎస్డీ మాధురి విశాఖలో విధులు నిర్వర్తించారు. విశాఖపట్నానికి చెందిన ప్రజాప్రతినిధి సిఫార్సుతో సిఎంఓలో ప్రవేశించినట్టు చెబుతారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఓఎస్టీలుగా పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు ఐఏఎస్ హోదా లభించింది. అప్పట్లో ముఖ్యమంత్రి కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న ధనుంజయ్ రెడ్డి ఓఎస్డీ నీలకంఠరెడ్డితో పాటు పులివెందుల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న అనిల్ రెడ్డిలను ఎంపిక చేశారు. హోదా కోసం అర్హత కలిగిన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 40మంది అధికారులు కొద్ది నెలల క్రితం జిఏడికి దరఖాస్తు చేసుకున్నారు.

వివిధ రకాల వడపోతల తర్వాత ఎంపిక ఉండటంతో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకున్నారు. అన్ని దశలు దాటుకున్న తర్వాత ముఖ్యమైన వ్యక్తుల ఆశీస్సులు ఉన్న వారికే హోదా లభించినట్లు ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రెండు పోస్టుల్లో ఒకే వర్గానికి ప్రాధాన్యత కల్పించడంపై ఇతర దరఖాస్తుదారులు నిరుత్సాహానికి గురయ్యారు. ఇప్పుడు అదే వర్గానికి అవకాశం దక్కుతుందనే అక్రోశం వ్యక్తం చేస్తున్నారు. జిఏడి సర్వీసెస్ షార్ట్ లిస్ట్ చేసిన జాబితాను ఎన్నికల కోడ్ రాకముందే రాష్ట్ర ప్రభుత్వం డిఓపిటికి సిఫార్సు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిఎస్ ఎంపిక చేసిన జాబితాను సిఎంఓకు సిఫార్సు చేశారు. తుది జాబితాలో పేర్లు దక్కించుకున్న వారికి కన్ఫర్డ్ హోదాను కట్టబెట్టేందుకే టిడ్కో జిఎం పోస్టింగ్ ఇచ్చినట్టు ఆరోపిస్తున్నారు. కన్ఫర్డ్ హోదా కోసం దరఖాస్తు చేసుకునే నాన్ రెవిన్యూ అధికారులకు కనీసం మూడేళ్ల సర్వీసుతో పాటు కనీసం ఏడు క్రెడెన్షియల్స్ ఉండాలని చెబుతున్నారు. సర్వీస్ రికార్డు, పనితీరు ఆధారంగా ఎంపిక జరుగుతుంది. నాన్ స్టేట్ సివిల్ సర్వీసెస్ కింద ఐఏఎస్లుగా పోస్టింగ్లు ఇచ్చేందుకు 85 శాతం రెవెన్యూశాఖ వారిని, మిగిలిన 15 శాతం ఇతర శాఖల వారిని ఎంపిక చేస్తారు. కన్ఫర్డ్ సర్వీసెస్‌కు ఎంపిక చేసినపుడు రెవెన్యూ నుంచి వచ్చే వారికి మౌలిక పరీక్ష ఉండదు. ఇతర శాఖల వారికి మాత్రం పరీక్ష నిర్వహిస్తారు. సిఎంఓలో పనిచేసిన ఒకే ఒక్క కారణంతో ఎంపికలు జరిగాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

# ఈసీకి కుప్పలు కుప్పలుగా ఫిర్యాదులు

విజయవాడ :ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికలకమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో లోక్ సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతూ ఉండటంతో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిన నాటి నుంచి ప్రత్యేక బృందాలతో ఎక్కడ ఎలాంటి గొడవలు గాని, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే వాటిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తక్షణమే చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో జిల్లాల వారీగా కూడా చేస్తున్న ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యటన కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో శాంతిభద్రత సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే రాష్ట్ర అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటుతోపాటు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్?లు ఏర్పాటు చేశారు. అంతఃరాష్ట్ర సరిహద్దుల వద్ద కూడా తనిఖీలు ముమ్మరం చేశారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, బంగారాన్ని సీజ్ చేస్తున్నారు. ఇక రాష్ట్రంలో వివిధ కారణాల చేత ఆయుధాలు లైసెన్సులు తీసుకున్న వారి వద్ద నుంచి గన్ లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 8,681 లైసెన్డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మరో 17 ఆయుధాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద 150 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. రాష్ట్రం లోపల 148 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై ఉన్న బ్యానర్లు, పోస్టర్లు, వాల్ పెయింటింగులు తొలగించారు. ఎన్నికలకు సంబంధించి జరిగిన హింసలో ఒకరు మరణించగా, 31 మంది గాయపడినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై 247 ఎఫ్ఐఆర్?లు నమోదు చేశారు. సి –విజిల్ యాప్ ద్వారా భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతన పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూస్తున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 7838 ఫిర్యాదులు అందాయి. పోలీసుల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ. 17 కోట్ల 85 లక్షల నగదు సీట్ చేశారు. 882 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. 163 గ్రాముల డ్రగ్స్,1236 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా పట్టుబడిన వాటికి సంబంధించి 4337 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# వచ్చే వారం ఇంటర్ ఫలితాలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాల పై విద్యాశాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఓ వైపు ఎన్నికల హడావుడి, మరోవైపు విద్యార్థులు పరీక్షా ఫలితాల కోసం ఎదురు చూస్తుండటంతో ఇంటర్ ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఏప్రిల్ రెండో వారంలోనే ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేయనుంది. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడంతో ఏప్రిల్ 12–15 ంజూతీతిశ్రీ 12–15 తేదీల మధ్య ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇంటర్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులపై ఎన్నికల ప్రభావం ఉండకుండా సార్వత్రిక ఎన్నికలకు ముందే ఫలితాలను విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో విధాన పరమైన నిర్ణయాలన్నీ ఈసీ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఫలితాల వెల్లడిపై ఈసీ అమోదంతో తేదీని ఖరారు చేయనున్నారు. గతంలో మాదిరి ఇంటర్ ఫలితాల విడుదలలో రాజకీయ నాయకులు ప్రమేయం ఏమి ఉండదు. బోర్డు ఉన్నతాధికారులే వాటిని విడుదల చేస్తారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను మార్చి ఒకటో తేదీ నుంచి 30 వరకు నిర్వహించారు. మొదట ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. ఆ వెంటనే విద్యాశాఖ అధికారులు మూల్యాంకనం చేపట్టారు. ఇంటర్మీడియట్‌లో మొదటి ఏడాది, రెండో ఏడాది కలిపి మొత్తం 9,99,698 మంది పరీక్షలు రాశారు. ఇంటర్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం కోసం 23 వేలమంది అధ్యాపకులను ఇంటర్ బోర్డు నియమించింది. బుధవారంతో ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్ ముగిసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఫలితాలను కంప్యూటర్లలో డేటా ఎంట్రీ పూర్తి చేసి విడుదల చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ఏపీలో పదో తరగతి ూాఅ ఖీవబబీశ్రీబిబ పరీక్షలను 6,30,633 మంది విద్యార్థులు రాశారు. ప్రస్తుతం పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ రాష్ట్రంలోని 26 జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. మొత్తం 47,88,738 జవాబు పత్రాల వేల్యుయేషన్ కోసం 25 వేలమంది ఉపాధ్యాయులను నియమించారు. గతంలో వాల్యుయేషన్‌లో రకరకాల సమస్యలు తలెత్తడంతో ఈ ఏడాది ప్రతి కేంద్రంలో గరిష్టంగా 900 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. గత ఏడాది ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు ఏప్రిల్ 26న విడుదల చేశారు. మే 6న పదోతరగతి ఫలితాలు విడుదలయ్యాయి.

షెడ్యూల్ ప్రకారం గురువారంతో మూల్యాంకనం పూర్తి కావాల్సి ఉన్నా ముందే జవాబు పత్రాల మూల్యాంకనం కొలిక్కి వచ్చింది. నేడు జవాబు పత్రాల వెరిఫికేషన్, డేటా ఎంట్రీ వంటి పనులను ప్రారంభిస్తారు. ఏప్రిల్ 12వ తేదీ నాటికి ఇంటర్మీడియట్ ఫలితాలను వెల్లడించే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ ఒకటిన ప్రారంభించిన పదో తరగతి మూల్యాంకనం కూడా ఎనిమిదో తేదీతో పూర్తి చేస్తారు. వాటిని కూడా మూల్యాంకనం పూర్తైన వారంపదిరోజుల్లోనే విడుదల చేస్తారు. ఏప్రిల్ 20లోపే పదో తరగతి ఫలితాలు వస్తాయని సెకండరీ బోర్డు వర్గాలు చెబుతున్నాయి. పదోతరగతి, ఇంటర్ ఫలితాలతో పాటు సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల చేస్తారు.

# ఇచ్ఛాపురం...వార్ వన్ సైడేనా

శ్రీకాకుళం : రాష్ట్రంలో శివారు నియోజకవర్గం ఇచ్ఛాపురం. పక్క రాష్ట్రం ఒడిశాకు అనుకుని ఉండే ఈ నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా సీఎం జగన్.. ఆయన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరర్‌రెడ్డిని విజయతీరాలకు చేర్చిన పాదయాత్రల విజయోత్సవానికి వేదికైంది ఇచ్ఛాపురమే. అందుకే ఇచ్ఛాపురం అంటే వైఎస్ ఫ్యామిలీకి ఎంతో సెంటిమెంట్. ఆంధ్రా–ఒడిశా బోర్డర్‌లో ఉన్న నియోజకవర్గం. మన రాష్ట్రాన్ని ఉత్తర భారతదేశంతో అనుసంధానం చేసే చక్కని ప్రదేశం. ఒకవైపు సముద్ర తీరం.. మరోవైపు జాతీయ రహదారి.. మధ్యలోని అందమైన ఉద్దానం ప్రాంతం. పచ్చని కొబ్బరి తోటలతో చాలా అహ్లాదం ఉంటుంది ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రశాంతమైన నిష్కంళక వాతావరణం ఉంటుంది.. ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి జగన్ కుటుంబానికి సెంటిమెంట్ పరంగా ఇచ్ఛాపురం ఎంతో ముఖ్యం. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రస్తుత సీఎం జగన్ చేసిన పాదయాత్రలు.. వీరిద్దరికి మధ్యలో వైసీపీ విజయానికి వైఎస్ షర్మిల చేసిన పాదయాత్ర విజయోత్సవ వేడుకలు ఇచ్ఛాపురంలోనే నిర్వహించారు. ఇచ్ఛాపురంలో పాదయాత్ర ముగించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు వైఎస్ రాజశేఖరరెడ్డి. నేటి సీఎం జగన్?. ఆ కుటుంబానికి అంతటి ప్రాధాన్యం ఉన్న ఇచ్ఛాపురంలో ఒక్కసారి కూడా వైసీపీ గెలవలేదు. అంతేకాదు.. గత నాలుగు దశాబ్దాల్లో 9సార్లు ఎన్నికలు జరిగితే ఒక్కసారి మాత్రమే టీడీపీ ఓడిపోయింది. అదీ 2004లో వైఎస్ పాదయాత్ర ఎఫెక్ట్ బాగా పనిచేయడంతో కాంగ్రెస్ విజయం సాధించింది. 1983 నుంచి ఇప్పటివరకు ఒక్కసారి తప్ప మిగిలిన 8 సార్లు టీడీపీ అభ్యర్థులే ఇచ్ఛాపురంలో గెలుస్తూ వస్తున్నారంటే ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి ఎంతటి పట్టుందో చెప్పొచ్చు. ఈ నియోజకవర్గం పరిధిలో మొత్తం నాలుగు మండలాలు ఉన్నాయి. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలు.. 2 లక్షల 67 వేల 108 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో లక్ష 30 వేల 130 మంది పురుష ఓటర్లు ఉండగా, లక్ష 36 వేల 961 మహిళా ఓటర్లు ఉన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్.. తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పిరియా సాయిరాజ్ పై 7వేల 145 ఓట్ల తేడాతో విజయం సాధించారు. గత రెండు ఎన్నికల్లోనూ వరుసగా గెలుస్తూ వస్తున్న అశోక్ వచ్చే ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. ఈసారి హాట్రిక్ కొట్టడం ఖాయమనే ధీమాగా ఉన్నారు ఎమ్మెల్యే అశోక్. ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని.. ఇచ్ఛాపురంలో తాను.. రాష్ట్రంలో టీడీపీ గెలవడం ఖాయమంటున్నారు అశోక్. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఆరు సామాజిక వర్గాల ప్రభావం ఎక్కువ. జనాభా పరంగా రెడ్డిక, యాదవ, మత్సకార సామాజిక వర్గాలు తొలి మూడు స్థానాల్లో ఉండగా, కళింగ, బెంతు ఒరియాలు, శ్రీశయన సామాజిక వర్గాలు ఓట్లు ఎన్నికల్లో ప్రభావం చూపుతాయి. అయితే ఏ ఒక్క కులానికి పూర్తిస్థాయిలో మెజార్టీ లేకపోవడం.. అన్ని కులాలు బీసీ వర్గానికే చెందడంతో తొలి నుంచి టీడీపీ హవా చూపుతోంది. టీడీపీ ఆధిపత్యానికి చెక్ చెప్పేందుకు అప్పట్లో కాంగ్రెస్, ఇప్పుడు వైసీపీ యాదవ, కళింగ సామాజికవర్గాలకు అవకాశాలు ఇచ్చినా, మిగతా కులాల మద్దతుతో కంచుకోటను కాపాడుకుంటూ వస్తోంది టీడీపీ. ఐతే ఈసారి ఎలాగైనా టీడీపీ కోటను బద్దలుకొట్టాలనే ఉద్దేశంతో తొలిసారిగా మహిళను బరిలోకి దింపింది అధికార పార్టీ. గత ఎన్నికల్లో ఓడిన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌కు బదులుగా ఈసారి ఆయన సతీమణి విజయకు అవకాశం ఇచ్చింది. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతానని.. ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని సీఎం జగన్‌కు గిఫ్ట్‌గా ఇస్తానని చెబుతున్నారు వైసీపీ అభ్యర్థిని పిరియా విజయ. ఇచ్ఛాపురం చరిత్రలో అసెంబ్లీకి పోటీ చేస్తున్న రెండో మహిళా అభ్యర్థి పిరియా విజయ. 2004లో టీడీపీ తరపున దక్కత ఏకాంబరి పోటీచేయగా, కాంగ్రెస్ అభ్యర్థి నరేశ్‌కుమార్ అగర్వాల్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఐతే ఈ ఎన్నికల్లో గెలిచి ఇచ్ఛాపురం తొలి మహిళా ఎమ్మెల్యేగా రికార్డు సృష్టిస్తానంటున్నారు పిరియా విజయ. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ఉన్న పిరియా విజయ.. నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. 2009లో విజయ భర్త సాయిరాజ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వైసీపీలో చేరిన పిరియా కుటుంబానికి వైసీపీలో ఎంతో ప్రాధాన్యమిచ్చారు. ఎలాగైనా ఇచ్ఛాపురంలో వైసీపీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని ఇతర నేతలకు పదవులు కట్టబెట్టింది పార్టీ. దీంతో ఈసారి ఎలాగైనా గెలుస్తామనే నమ్మకం ప్రదర్శిస్తున్నారు పిరియా విజయ. మొత్తానికి రెండు పార్టీలూ హోరాహోరీగా తలపడుతున్నాయి. కంచుకోటను కాపాడుకోవాలని టీడీపీ.. ఈసారి టీడీపీ రికార్డును బ్రేక్ చేయాలని వైసీపీ వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. అధికార పార్టీలో కొంతవరకు గ్రూపు తగాదాలు తలనొప్పిగా మారాయనే ప్రచారం ఉంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఏకపక్ష విధానాలపై క్యాడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. పార్టీ కోసం పదేళ్లుగా పనిచేస్తున్న వారు సైతం ఒక్కొక్కరుగా సైలెంట్ అయిపోతున్నారు. కంచలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, పలు గ్రామాల సర్పంచ్‌లు పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు చెబుతున్నారు. వీరందరినీ కలుపుకుని వెళితే వైసీపీకి చాన్స్ వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇదే సమయంలో టీడీపీ సంఘటితంగా పోరాడుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే అశోక్ హ్యాట్రిక్ ఖాయమంటోంది. ఈ పరిస్థితుల్లో మహిళా అభ్యర్థిగా తొలిసారి అసెంబ్లీ బరిలో నిలిచిన పిరియా విజయ ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి ప్రభుత్వ పథకాలు, గత ఐదేళ్లుగా చేసిన అభివృద్ధిపైనే వైసీపీ ఆశలు పెట్టుకుంది. ఈసారి టీడీపీ కోటను బద్ధలుకొడతానంటోంది. నిజంగా వైసీపీ ఆశలు నెరవేరతాయా? టీడీపీకే జనం జైకొడతారా? అన్నది చూడాల్సి వుంది.

# మన్యంలో వడగాల్పులు

ఏలూరు : ఏపీ, తెలంగాణల్లో ఉక్కపోత, వడగాలులతో జనం అల్లాడిపోతున్నారు. పగలు రోడ్ల మీదకు రావాలంటేనే భయపడుతున్నారు. ఏప్రిల్ నెల మొదట్లోనే ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలను దాటేశాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చి నెల నుంచి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదవుతోంది. మార్చిలో మధ్య వాతావరణం సాధారణ స్థితికి చేరినా చివరి వారం నుంచి అధిక ఉష్ణోగ్రతలు కొనసాగాయి. ఏప్రిల్ నాటికి అవి మరింత పెరిగాయి. తెలంగాణలో రెండు జిల్లాల్లో తప్ప అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్, జగిత్యాల, నల్గొండ, ఖమ్మం, గద్వాల, ఆదిలాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలను దాటింది. నల్గొండ జిల్లాలోని నిడమనూరులో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పగటి ఉష్ణోగ్రతల పెరుగుదలతో పాటు రాత్రి పూట ఉక్కపోత ప్రజల్ని వేధిస్తోంది. ఏసీలు, కూలర్లకు డిమాండ్ పెరిగింది. దేశ వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదయ్యే రాష్ట్రాల్లో ఏపీ తెలంగాణలు కూడా ఉన్నాయని ఇప్పటికే ఐఎండి ప్రకటించింది. గత ఏడాది కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయనే హెచ్చరికలతో జనం బెంబెలెత్తి పోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా అధిక ఉష్ణోగ్రతలతో హెచ్చుతగ్గులు కూడా అధికంగా నమోదైనట్లు అమెరికన్ వాతావరణ అధ్యయన సంస్థ క్లైమేట్ ప్రకటించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఏపీ, తెలంగాణల్లో వాతావరణాల్లో వస్తున్న మార్పులను విశ్లేషించారు. 1970 జనవరి 1 నుంచి 2023 జూన్ 30వరకు 53ఏళ్ల పాటు దేశంలో ఉష్ణోగ్రతలలో వచ్చిన మార్పులను అత్యాధునికి పద్ధతుల్లో విశ్లేషించారు. ఈ అధ్యయనంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఏటా ఏప్రిల్ – జూన్ మధ్య కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. యాభై ఏళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. యాభై ఏళ్ల క్రితంతో పోలిస్తే తెలంగాణలో సగటు ఉష్ణోగ్రత 0.5డిగ్రీలు పెరిగింది. ఏపీలో 0.9డిగ్రీలు పెరిగింది. దేశంలో వేగంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ 15వ స్థానంలో తెలంగాణ 28వస్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడలో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉంది. అలాగే 130 మండలాల్లో వడగాల్పులు, ఎల్లుండి 5 మండలాల్లో తీవ్ర, 253 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

వడగాల్పులు వీచే మండలాలు(130) :– శ్రీకాకుళం 4 , విజయనగరం 19, పార్వతీపురంమన్యం 12, అల్లూరి సీతారామరాజు 4,అనకాపల్లి 13, కాకినాడ 9, తూర్పుగోదావరి 3, కృష్ణా1, ఎన్టీఆర్ 14, గుంటూరు 5, పల్నాడు6, నంద్యాల 19, అనంతపురం 1, వైఎస్సార్ 20 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో43.4శీఅ, అనంతపురం జిల్లా తెరన్నపల్లి, ప్రకాశం జిల్లా దరిమడుగు, నంద్యాల జిల్లా బ్రాహ్మణకొట్కూరులో 43.3శీఅ, కర్నూలు జిల్లా లద్దగిరిలో 43.2శీఅ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. అలాగే కడపజిల్లా వీరాపునాయుని మండలంలో తీవ్రవడగాల్పులు, 59 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. ప్రజలు వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలి, వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ూఖీూ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

# సీట్ల మార్పులో వ్యూహాత్మక అడుగులు

ఏలూరు : ఎన్డీయే కూటమి పొత్తుల్లో భాగంగా సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల మార్పుల్లో జనసేన–టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. టీడీపీతో అంతర్యుద్ధం ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ నుంచి జనసేనలోకి వచ్చే నేతలకు టికెట్లిస్తూ పవన్ డిఫరెంట్ స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి అవనిగడ్డ టికెట్ ఆశించిన మండలి బుద్ధప్రసాద్.. పొత్తులో భాగంగా ఆ సీటు జనసేనకు కేటాయించడంతో కండువా మార్చేశారు. జనసేనలోకి జంప్ అయ్యారు. నేరుగా పవన్ కళ్యాణ్‌ను కలిసి కండువా కప్పుకున్నారాయన. ఎట్టకేలకు టికెట్ దక్కించుకున్నారు. జనసేన నుంచి అవనిగడ్డ తరపున పోటీకి సిద్ధమయ్యారు. మండలి బుద్ధ ప్రసాద్ పోటీపై అధికారిక ప్రకటన విడుదల చేశారు పవన్. బుద్ధా పార్టీలో చేరినప్పటి నుంచి అవనిగడ్డ జనసేన భగ్గుమంటోంది. జనసేన ఓటమికి పనిచేసినవారిని పార్టీలోకి ఎలా తీసుకుంటారంటూ స్థానిక నేతల ఆందోళనలకు దిగారు. గతకొన్ని రోజుల నుంచి పెద్ద ఎత్తున నిరసనగళం వినిపిస్తున్నారు. బుద్ధాకి అవనిగడ్డ సీటు కేటాయిస్తే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటూ జనసేన అధిష్టానాన్ని హెచ్చరించారు పార్టీ శ్రేణులు. అయినప్పటికీ మండలి బుద్ధ ప్రసాద్ వైపే మొగ్గుచూపారు పవన్. ఆయన గెలుపుకోసం అవనిగడ్డ జనసేన నేతలు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. భీమవరం అసెంబ్లీ స్థానానికి టీడీపీ మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును జనసేన అభ్యర్థిగా ఇప్పటికే ప్రకటించారు పవన్. భీమవరం నుంచి తొలుత పవన్‌కల్యాణ్ పోటీ చేయాలని నిర్ణయించినప్పటికీ సమీకరణాల్లో భాగంగా రామాంజనేయులును బరిలోకి దించాలని నిర్ణయించారు. రామాంజనేయులు 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున భీమవరం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి బరిలో నిలిచిన ఆయన ముక్కోణ పోటీలో ఓడిపోయారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా భీమవరం నుంచి పవన్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయకృష్ణ ఇటీవలే పిఠాపురంలో పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. పిఠాపురంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పవన్ కల్యాణ్ ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకొండ అసెంబ్లీ స్థానం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించినా ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. పార్టీ కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని జయకృష్ణకు సూచించారు పవన్. గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పాలకొండ నుంచి మొత్తం ఐదుగురు ఆశావహులు టికెట్ ఆశిస్తున్నారు. దీంతో రాజకీయం ఉత్కంఠ భరితంగా మారింది. అయితే నిమ్మక జయకృష్ణకే టికెట్ ఖాయమన్న ప్రచారం కూటమి నాయకుల్లో ఉంది. రైల్వే కోడూరు సీటు మార్పుపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు పవన్. యనమల భాస్కర్‌రావుకు బదులుగా ముక్కావారిపల్లె సర్పంచి అరవ శ్రీధర్‌కు సీటు కేటాయించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరిగిందని పవన్ ప్రకటించారు. మరోవైపు అధిష్టానం తీరుపై ఆగ్రహంతో ఉన్నారు జనసేన నేతలు. సీట్ల కోసం పార్టీలు మారిన వారిని ఎలా నెత్తిన పెట్టుకుంటారంటూ మండిపడుతున్నారు. ఇన్నేళ్లు కష్టపడ్డవారిని గుర్తించకుండా పార్టీలు మారిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఫైర్ అవుతున్నారు. జనసేన పోలవరం అభ్యర్థి బాలరాజును మార్చాలని పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు సమాచారం. తాజా సర్వేలు బాలరాజుకు అనుకూలంగా లేవంటూ జనసేన అభ్యర్థిని మార్చే పనిలో పడింది. ఒకవేళ జనసేన టికెట్ కేటాయిస్తే టీడీపీ నుంచి జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు సూర్యచంద్రరావు. ఇక, ఎన్నికలు జరిగే మే 13 సమీపిస్తున్న తరుణంలో మార్పులు– చేర్పులు త్వరగా జరగాలని కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# సగం మంది ఇతర పార్టీలకే..

నెల్లూరు : పొత్తులో భాగంగా 60, 50, 40 సీట్లంటూ ఊరించి చివరికి జనసేన పార్టీని 21 సీట్లకే పరిమితం చేశాడు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. అదే మహా ప్రసాదం అని సంతోషపడుతున్నాడు పవన్ కళ్యాణ్. పోని ఇచ్చిన 21 స్థానాలు అచ్చంగా జనసేనకే కేటాయించారా అంటే లేదట. 21 సీట్లలో పార్టీ కోసం పని చేసిన 11 మందికి మాత్రమే టికెట్ కేటాయించారని.. మిగతా 10 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులే బరిలో దిగారని తెలిసి జనసేన కేడర్ షాక్ లో ఉంది. ఇలాంటి పొత్తులు, పొత్తు ధర్మం ఎక్కడా చూడలేదు అని వాపోతున్నారు గ్లాస్ పార్టీ నేతలు. పైగా పవన్ దీనిపై మౌనంగా ఉండటం తెలిసే టీడీపీ వారికి టికెట్లు కేటాయించడం వారిని మరింత బాధపెడుతుంది. గత ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీచేసిన అభ్యర్థులే.. ఇప్పుడు ఎన్నికల ముందు జనసేనలో చేరి టికెట్లు దక్కించుకోవడం చూసి జనసేన శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ, జనసేన రెండు మిత్రపక్ష పార్టీలే అయినప్పుడు పొత్తులో భాగంగా ఆ సీట్లు టీడీపీనే ఉంచుకుని జనసేనకు వేరే చోట కేటాయించవచ్చు కదా. కానీ ఇలా చేయడం ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి వరకు జనసేన పెండింగ్ లో ఉంచిన అవనిగడ్డ, పాలకొండ నియోజకవర్గాల్లో సైతం తాజాగా సోమవారం టీడీపీ నేతలే జనసేనలో చేరి టికెట్లు దక్కించుకోవడం చూసి జనసేన నేతలు మండిపడుతున్నారు. టీడీపీకి చెందిన మండలి బుద్ధప్రసాద్, నిమ్మక జయకృష్ణలు సోమవారం పవన్ సమక్షంలో జనసేనలో చేరి ఆ రెండు టికెట్లు దక్కించుకోవడం విశేషం. అంతేకాక జనసేనకు కేటాయించిన యలమంచిలి, భీమవరం స్థానాల్లో పార్టీ ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులు పంచకర్ల రమేష్, అంజిబాబు 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులుగా పోటీచేశారని.. ఇప్పుడు పొత్తు తర్వాత వారు జనసేనలో చేరిన విషయాన్ని ఆ పార్టీ శ్రేణులు గుర్తుచేసుకుని బాధపడుతున్నారు. ఇవి నిజమైన పొత్తు రాజకీయాలు ఎలా అవుతాయని జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు.

# మరో నలుగురు గ్యారంటీ

హైదరాబాద్ : పార్లమెంటు ఎన్నికల వేళ తెలంగాణలో అత్యంత గడ్డు పరిస్థితి ఎదుర్కుంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది పదేళ్లు రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్సే. అధికారం కోల్పోయిన వెంటనే ఇన్నాళ్లూ ఆ పార్టీలో పదవులు అనుభవించిన నేతలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. అధికారం ఎక్కడ ఉంటే.. తాము అక్కడ అన్నట్లు చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీ మారుతున్నారు. ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు జంప్ అయ్యారు. ఇక కీలక, సీనియర్ నాయకులు సైతం సెలవంటూ వెళ్లిపోతున్నారు. ఇంకా అనేక మంది అధికార పార్టీతో టచ్‌లో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది.ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక విషయంలో అధికార కాంగ్రెస్ కూడా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గోప్యత పాటిస్తోంది. తుక్కుకూడ సభలో చేరేవారి పేర్లు వెల్లడించడంలేదు. ఇటు గులాబీ భవన్, అటు గాంధీ భవన్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పది మంది వరకు ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ఈమేరకు ఇప్పటికే చర్చలు, సంప్రదింపులు పూర్తయినట్లు గాంధీ భవన్ నుంచి సమాచారం అందుతోంది.గతంలో కాంగ్రెస్‌లో పనిచేసి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించి పదేళ్ల క్రితం బీఆర్ఎస్‌లోచేరిన నేత కే.కేశవరావు. ఇటీవలే మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే నేతలు, ఎమ్మెల్యేలను చూసుకోవాల్సిన బాధ్యతలను కేకేకు అప్పటించినట్లు తెలుస్తోంది. ఆ పార్టీతో పదేళ్లు తనకు ఉన్న పరిచయాలతో వీలైనంత ఎక్కువ మందిని కాంగ్రెస్‌లోకి తీసుకురావాలని యత్నిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు కేకే మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది. టీడీపీ నేతలను కూడా కాంగ్రెస్‌లో చేరుందకు కేకేతో చర్చలు జరుతున్నట్లు సమాచారం.10 సంవత్సరాలు ఒక వెలుగు వెలిగి.. అంతకుముందు ఉద్యమ పార్టీగా మన్ననలు అందుకున్న భారత రాష్ట్ర సమితికి ఇంతటి దుస్థితి రావడానికి కారణం ఏంటి? అసలు ఏం జరిగింది? వీటన్నింటికీ గులాబీ శ్రేణులు నోరు మెదపక పోయినప్పటికీ.. తాజా పరిణామాలను చూస్తే తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేయాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల అరెస్టు, ఎమ్మెల్యే, ఎంపీలు వలస వెళ్తుండడంతో.. కేసీఆర్ తెలంగాణ భవన్ వాస్తు పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది తెలంగాణ భవన్లోకిఎంట్రీతోపాటుఎగ్జిట్‌మార్గా లలో సమూల మార్పులు చేస్తున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటివరకు తెలంగాణ భవన్ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలకు భారత రాష్ట్ర సమితి నేతలు వాయవ్య గేటును ఉపయోగించేవారు. ఇకపై వాయవ్య గేటు నుంచి కాకుండా ఈశాన్య గేటు నుంచి రాకపోకలు సాగించాలని కేసీఆర్, కీలక నేతలకు వాస్తు పండితులు సూచించారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈశాన్యం గేటు నుంచి రాకపోకలు సాగించేలా కొత్తగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. వాయవ్య గేటు కూడా మూసివేసినట్టు తెలుస్తోంది. సో.. మొత్తానికి భారత రాష్ట్ర సమితి ఓటమికి ఆ గేటు సరిగా లేకపోవడమే కారణమా? ఇప్పుడు గేటు సరి చేశారు కాబట్టి ఇకపై భారత రాష్ట్ర సమితికి అంతా లాభమే జరుగుతుందా.. పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటుందా? ఏమో దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

### పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు,

# మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- సహాయ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో హనుమా నాయక్**

**- 2వ బ్యాచ్ పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం**

మంథని : పోలింగ్ రోజు పాటించాల్సిన ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో వి. హనుమా నాయక్ అన్నారు. రామగిరి లోని జే.ఎన్.టి.యు. హెచ్, యూనివర్సిటీ కళాశాల, మంథని లో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల 2వ బ్యాచి పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పిని సరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దిన్, ఎ. నాగరాజు, బి.రాంచందర్, మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ దిశగా అడుగులు

హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలతో పాలనలో దూకుడుగా ముందుకు సాగుతోంది. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అలానే తమ పాలనలో ప్రజా సంక్షేమ నిర్ణాయలు తీసుకుంటుంది. ఈ క్రమంలో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తోన్న కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేయడాని రెడీ అయ్యింది రేవంత్ సర్కార్. ఫీజుల నియంత్రకు కొత్త చట్టం తీసుకురాబోతుంది. ఆ వివరాలు..రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కొరడా ఝుళిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అయ్యింది. కార్పొరేట్ కాలేజీల్లో పెరుగుతున్న ఫీజులపై తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది కాంగ్రెస్ సర్కార్. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురి చేయడంతో గతంలో.. పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే.అయితే.. ఫీజుల అంశంపై గతంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని.. సరైన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. దాంతో తల్లిదండ్రుల ఆశలన్నీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీదనే ఉన్నాయి. వారి విన్నపం మేరకు కాంగ్రెస్ సర్కార్ ఫీజుల దోపిడికి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాలయాలపై దృష్టి సారించింది. అనుమతులు లేకుండా కొనసాగుతోన్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు చేపట్టడమే కాకుండా.. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం కూడా తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం అయితే.. ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల కోడ్ నడుస్తుండటంతో ఇప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. దాంతో ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశమై ఫీజుల నియంత్రణపై ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే దీనిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి చట్టం చేసి.. అది అమల్లోకి వచ్చే సరికి అడ్మీషన్లు పూర్తయిపోయి తరగతులు కూడా ప్రారభమవుతాయంటూ వాపోతున్నారు

# రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

సూర్యాపేట : సాగు నీరు అందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్న మన తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి,2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు పండిన పంటపై 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం అన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదని అన్నారు.ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని తెలిపారు.కరెంటు లేదు, నీళ్లు లేవు.రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూమ్ రాంగ్ అవుతుందా...

హైదరాబాద్ : వాళ్లను అధిగమించడం.. ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకోవడంలో కేసీఆర్ దిట్ట. రాజకీయ వ్యూహాలు రచించడంలో, ఎత్తుకు పైఎత్తు వేయడంలో నేర్పరి. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి కేసీఆర్ వ్యూహాలు బెడిసి కొడుతున్నాయి. నేర్పరితనం పనిచేయడం లేదు. ఎన్నిల్లో తీసుకున్న నిర్ణయాలు బూమరాంగ్ కావడంతో మూడోసారి అధికారంలోకి రావాలన్న ఆకాంక్ష నెరవేరలేదు. ప్రతిపక్షానికి పరిమితమవ్వడమే కాకుండా.. విపక్ష నేతగా తీసుకుంటున్న నిర్ణయాలు విఫలమవుతున్నాయి. అధికారం కోల్పోయిన డిప్రెషన్‌లో కేసీఆర్ చాణక్యం పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికార కాంగ్రెస్ ఇరుకున పెట్టేందుకు ఎంచుకున్న అస్త్రాలన్నీ విఫలం అవుతున్నాయి. తాజాగా రైతు రాజకీయం బూమరాంగ్ అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కరువుకు కాంగ్రెస్ కారణం అని బదనాం చేయడంతోపాటు రైతులను ఆదుకోవాలనే డిమాండ్‌తో కేసీఆర్ రైతు రాజకీయం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఆయన పొలం బాట పట్టారు. ఏప్రిల్ 2న మూడు జిల్లాల్లో పర్యటించిన గులాబీ బాస్.. కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ ప్రకటించాలని, పంటలు ఎండి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే కేసీఆర్ డిమాండ్లు బాగానే ఉన్నా.. అవి ఆయన వైఫల్యాలనే రైతులకు గుర్తు చేస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.లక్ష రుణమాఫీ, నిరుద్యోగులకు రూ.3 వేల భృతిని గుర్తుకు తెస్తున్నాయి. ఐదేళ్లలో రూ.లక్ష రుణమాఫీ చేయని కేసీఆర్.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.2 లక్షల రుణమాఫీ

చేయమనడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక మద్దతు ధర కోసం రోడ్డు ఎక్కిన రైతులకు బేడీలు వేయించిన కేసీఆర్ ఇప్పుడు రూ.500 బోనస్ అడగడంపై రైతులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఏనాడు స్పందించని బీఆర్ఎస్ నేతల తీరును గుర్తు చేస్తున్నారు. రైతు ఆత్మహత్యలను వ్యక్తిగత ఆత్మహత్యలుగా నమోదు చేయాలని పోలీసులకు జారీ చేసిన ఆదేశాలనూ ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు.అధికారంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలను పట్టించుకోకుండా అధికారం కోల్పోగానే ఇప్పుడు పొలంబాట పట్టడంపై రైతులే విమర్శలు చేస్తున్నారు. కేవలం లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ పరువు కాపాడుకునేందుకే కేసీఆర్ రైతు రాజకీయం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఫామ్‌హౌస్, ప్రగతి భవన్ విడిచి రాని కేసీఆర్, రైతుబీమా రూ.5 లక్షలు ఇస్తున్నామని చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు మాత్రం రైతుల కోసం పోరాడుతున్నట్లు డ్రామా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.మొత్తంగా 2023 నవంబర్ నుంచి బీఆర్ఎస్‌కు ఏదీ కలిసిరావడం లేదు. ఆ పార్టీ ఏం చేసిన వేలెత్తి చూపేలా ఉన్నాయి. కేసీఆర్ సర్కార్ కు పదేళ్లు వెన్నుదన్నుగా ఉన్న రైతులే మొన్నటి ఎన్నికల్లో ఓడించారు. తాజాగా రైతుబాటపైనా పెద్దగా స్పందించకపోవడం ఆ పార్టీకి ఇబ్బందిగా మారింది.

# మండుతున్న ఎండలు...

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. నిప్పులు కొలిమిని తలపించేలా భానుడి తీవ్రత ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా మే రెండు, మూడు వారాల నుంచి నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు మొదటి వారం నుంచే నమోదవుతున్నాయి. అనేక చోట్ల వడగాడ్పులు, కొన్ని చోట్ల తీవ్ర వాడగాడ్పులు వీస్తుండడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. సాధారణంగా కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. రాయలసీమ, ఉత్తర కోస్తాలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాయలసీమలోని నంద్యాల, కర్నూలు, వైఎస్ఆర్, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తాలోని ప్రకాశం, పల్నాడు, ఏలూరు జిల్లాల్లో, ఉత్తర కోస్తాలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి. నంద్యాల జిల్లా అలమూరులో అత్యధికంగా 44.4 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. కర్నూలు జిల్లాలోని లద్దగిరిలో 44.2, వైఎస్ఆర్ జిల్లాలోని మద్దూరు, పల్నాడు జిల్లాలోని గురజాలలో 44.1 డిగ్రీలు, ప్రకాశం జిల్లాలోని తిప్పాయ పాలెంలో 44, శ్రీకాకుళం జిల్లాలోని జి సిగడాంలో 43.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లాలోని మాడుగులలో 43.7, చిత్తూరు జిల్లాలోని నింద్రలో 43.6, విజయనగరం జిల్లాలోన గుర్లలో 43.5, అన్నమయ్య జిల్లాలోని పెదమాండ్యంలో 43.4, తిరుపతి జిల్లాలోని ఎం నెల్లూరులో అత్యధికంగా 43, పల్నాడు జిల్లాలోని రెంటచింతలలో 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రెండు రోజుల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని విపత్తు నిర్వహణ సంస్థ, వాతావారణశాఖ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను హెచ్చరించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లాలో 46 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శుక్రవారం ఏపీలోని 94 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 159 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శనివారం 179 మండలాల్లో తీవ్ర వాడగాడ్పులు, 208 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని, ఆదివారం 44 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 193 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మరోవైపు ఈ నెల 8, 9 తేదీల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గడిచిన మూడు రోజులు నుంచి ఎండ తీవ్రతతో తెలంగాణ నిప్పులు కుంపటిగా మారింది. శుక్రవారం నలుగు జిల్లాల్లో ఏకంగా 43.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో తొమ్మిది జిల్లాల్లో 43.4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ మినహా మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ రంగ హెచ్చరికలనను వాతావరణశాఖ జారీ చేసింది. వీటల్లో 40 నుంచి 45 డిగ్రీలు మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని తెలిపింది. ఖమ్మం జిల్లా తీవ్రమైన వేడితో మండుతోంది. సాధారణం కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు ఇక్కడ నమోదవుతున్నాయి. శుక్రవారం 36.7 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా, 41.6 డిగ్రీలు నమోదైంది. రామగుండంలో సాధారణం కంటే 3.2 డిగ్రీలు, హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాచలంలో 2.7 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జనగామ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంది.ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ఆరోగ్యశాఖ సూచించింది. రాష్ట్రంలో వడగాడ్పులు హెచ్చరికలు ఉన్నాయని, కాబట్టి మధ్యాహ్నం 12 గంటలు నుంచి మూడు గంటలు మధ్య బయటకు రావద్దని సూచించింది. ఎండ తీవ్రత నేపథ్యంలో దాహం వేసినా, వేయకపోయినా వీలైనంత వరకు ఎక్కువ నీటిని తీసుకోవాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ తాగాలి. ఇంట్లో తయారు చేసిన మజ్జిగ, నిమ్మరసం, లస్సీ, పండ్ల రసాలు తాగాలి. ప్రయాణ సమయంలో వెంట నీటిని తీసుకెళ్లాలి. పుచ్చకాయ, మస్క్ మెలోన్, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర, ఇతర స్థానికంగా లభించే పండ్లను, కూరగాయలను తీసుకోవాలి. సన్నని వదులుగా ఉండే వస్త్రాలను ధరించాలి. ఎండలో వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, టవల్ వంటివి ధరించాలి. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలి. బాగా వెంటిలేషన్, చల్లని ప్రదేశాల్లో ఉండాలి. పగటిపూట కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచాలి. శిశువులు, చిన్న పిల్లలు, ఆరు బయట పని చేసే వ్యక్తులు, గర్భిణీలు, మానసిక అనారోగ్యంతో బాధపడే వ్యకక్తులు, శారీర అనారోగ్యంతో ఉండే రోగులు, గుండె జబ్బులు, అధిక రక్తపోటుతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఆల్కహాల్, టీ, కాఫీ, బయటి శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని తీసుకోకూడదు. పాచిపోయిన ఆహారం జోలికి వెళ్లవద్దు. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలు, పెంపుడు జంతువులను వదిలివేయవదద్దు. ప్రమాద సంకేతాలు ఉంటే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల నుంచి వైద్య సహాయం పొందాలి. గందరగోళం, చిరాకు, ఆందోళన, అటాక్సి, మూర్ఛ, కోమా వంటి పరిస్థితులు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. ఆదివారం నుంచి తెలంగాణలో మూడు రోజులపాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని పేర్కొంది.

# కడియం టార్గెట్ గా గులాబీ వ్యూహాలు

వరంగల్ : వరంగల్ జిల్లా అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలకు కడియం శ్రీహరి టార్గెట్‌గా మారారు. కొంతమంది బాహాటంగా.. మరికొంతమంది సైలెంట్‌గా ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేకు రాజకీయంగా ఉచ్చు బిగించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక పార్టీ మారారనే అక్కసు బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తుండగా.. తమ టికెట్టుకు ఎసరు పెట్టి కాంగ్రెస్ లో కీలకమవుతున్నారనే ఆగ్రహం 'హస్తం' నేతల్లో కనిపిస్తున్నది.అనుహ్యంగా కాంగ్రెస్ లోకి జంప్ అయిన కడియం శ్రీహరిని రాజకీయంగా దెబ్బకొట్టేందుకు బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తున్నది. కడియం కావ్యను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకుని నేతలు మాట్లాడటం గమనార్హం. ఈ సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి,



సారయ్య, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియంపై ఓ రేంజ్‌లో ఫైరయ్యారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అయితే కడియం శ్రీహరిని రాజకీయాల్లో ఓడించేది తానేనంటూ వేదిక మీద నుంచి ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలంతా కడియం శ్రీహరి వ్యక్తిగత వ్యవహారం, రాజకీయ జీవితంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాజకీయంగా అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు. కడియం శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని, ఇదే అంశాన్ని ప్రచారాస్త్రంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తున్నది.కాంగ్రెస్ లోకి వచ్చి.. కూతురికి టికెట్ ఇప్పించుకుంటున్న కడియంపై కాంగ్రెస్ నేతలు సైతం ఆగ్రహంతో ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం కడియం రాకపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. కడియం రావడంతో తమకు ఇబ్బంది అనే భావనలో ఉన్నట్లు సమాచారం. మంత్రులుగా ఉన్న సీతక్క, కొండా సురేఖలు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ. తన కూతురి రాజకీయ భవిష్యత్తు కోసమంటూ తమ నోటికాడి ముద్ద లాగేసు కున్నారని ఆశావహులు భావిస్తున్నారు. కొందరైతే కడియం పేరెత్తితేనే అగ్గి మీద గుగ్గిలమవుతున్నట్లు చర్చ జరుగుతున్నది. జిల్లా రాజకీయ సమీకరణాలను పట్టించుకోకుండా అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి తాము విధేయత చూపించాల్సిన అవసరం లేదన్న భావనతో ఎమ్మెల్యే లు ఉన్నారనే చర్చ జరుగుతున్నది. కడి యం శ్రీహరి చేరికను ఓ మంత్రి, నలు గురు ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకించిన ట్లు సమాచారం. అయితే పార్టీ పెద్దలు సర్దుబాటు ముచ్చటతో వారు అప్పుడు సరేనన్నా.. ఇప్పుడు సహకరించేది లేదనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ బలంగా ఉన్న వరంగల్ నుంచి కూతురును ఎంపీగా గెలిపించుకునేందుకు శ్రీహరి ఆరాటపడుతున్నారు. దీనికోసం పోరాటం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ విమర్శలు, ఆరోపణలపై ఎదురుదాడి చేస్తున్నారు. బీఆర్ఎస్ లక్ష్యాన్ని, కాంగ్రెస్ అంతర్గత ప్రతికూలతలను పసిగట్టిన వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దల సూచనలతో కడియం శ్రీహరి తన సీనియా రిటీ పక్కన పెట్టి.. కూతురు కావ్యను గెలిపించే బాధ్యతను తీసుకోవాలంటూ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయినిరాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డిల ఇంటికి స్వయంగా వెళ్లి మద్దతు కోరడం గమనార్హం. వరంగల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆరూరి రమేశ్ బరిలో దిగుతుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది స్పష్టత రాలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ బలంగా కనిపిస్తున్న ఈ సెగ్మెంట్లలో టఫ్ ఫైట్ ఉండనుందన్న విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో వరంగల్ స్థానంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొన్నది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులు సాధ్యమేనా?

హైదరాబాద్ : తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణలో వెల్లడవుతున్న విషయాలు అంటూ మీడియాలోకి వస్తున్న అంశాలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ హడావుడి చూసి దేశం మొత్తం ఆశ్చర్యపోతోంది. ట్యాపింగ్ అలా జరిగిందా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. కానీ నిరూపించగలరా అన్నది మాత్రం సందేహంగా మారింది. న్యాయ నిపుణులు కూడా ట్యాపింగ్ అంశాన్ని నిరూపించడం అసాధ్యమన్న భావనలో ఉన్నారు. ఎందుకంటే అసలు ఇప్పటి వరకూ ఒక్కటంటే ఒక్క కేసు కూడా టెలిగ్రాఫ్ చట్టం కింద పెట్టలేదు. టెక్నాలజీ కనిపించని ఈ కాలంలో ఇంకా అసాధ్యమన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ట్యాపింగ్ పేరుతో తెలంగాణలో జరుగుతున్న హడావుడిలోనూ ట్యాపింగ్ కేసు కాదు. బ్లాక్ మెయిల్ చేయడం .. డబ్బులు వసూలు చేయడం వంటివి పెడుతున్నారు. అంటే ట్యాపింగ్ ద్వారా ఫలానా నేరాలు చేశారని అంటున్నారు. అందుకే కేటీఆర్ ఏమీ చేయలేరని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టూనే తిరుగుతోంది. అనేక రకాల ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చాలా దేరింగ్ ప్రకటన చేశారు. కేటీఆర్ ధైర్యానికి చాలా కారణాలు ఉన్నాయని అనుకోవచ్చు. అందులో మొదటిది ఫోన్ ట్యాపింగ్ అనేనేరాన్ని ఇప్పటి వరకూ నిరూపించలేదు. నిరూపించే టెక్నాలజీ ఉందా అది మన న్యాయవ్యవస్థను మెప్పిస్తుందా అన్నదానిపై ఎన్నో డౌట్లు ఉన్నాయి. అందుకే టెలిగ్రాఫ్ చట్టం ప్రకారం ఇంత వరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేకపోయారని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ పోలీసులు టెలిగ్రాఫ్ యాక్ట్ కేసు పెడతామని చెప్పారు కానీ.. ఇంత వరకూ పెట్టారో లేదో స్పష్టత లేదు.ప్రస్తుతం తెలంగాణలో ట్యాపింగ్ ఇష్యూ మీద జరుగుతున్న వ్యవహారం విచారణలు ఏవీ నిజమైన ట్యాపింగ్ కేసు కాదు. ట్యాపింగ్ చేసి ఏం చేశారన్నదానిపైనే విచారణ జరుపుతున్నారు. ఫలానా చోట్ల డబ్బులు పట్టుకున్నామని వారిని బ్లాక్ మెయిల్ చేశామని ఫలానా వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకుని ఆస్తులు రాయించుకున్నారన్న కోణంలోనే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. వీటి ఆరోపణలకు మూలం ట్యాపింగ్. ప్రత్యేకంగా వార్ రూమ్‌ల్ని పెట్టుకుని ట్యాపింగ్ వ్యవహారాల్ని నడిపించారని పోలీసులకు స్పష్టంగా తెలుసు. కానీ నిరూపించే ఆధారాలు లేవు. సిరిసిల్ల, పాలకుర్తిలో వార్ రూమ్‌ల్ని పెట్టారని.. అక్కడ ఏ పోలీసు అధికారులు పని చేశారో కూడా తెలుసు. కానీ అక్కడ వారు ట్యాపింగే చేశారన్నదానికి మాత్రం ఆధారాలులేవు. ఎస్ఐబీ టీమ్ మొత్తం ట్యాపింగ్ ఆధారాల్ని ధ్వంసం చేశారని పోలీసులు కేసులు పెట్టారు. పోలీసులు హార్డ్ డిస్క్‌ల అవశేషాలను స్వాధీనంచేసుకున్నారు. ప్రణీత్ రావు ఆధారాలన్నింటినీ ధ్వంసం చేశారని హార్డ్ డిస్కుల్ని కట్ చేసి మూసీలో విసిరేశారని.. వాటిని స్వాధీనం చేసుకున్నామని అంటున్నారు. వాటిని ఎలా రీ ట్రీవ్ చేయాలన్నదానిపై పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. నిజానికి అది అసాధ్యమని సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ట్యాపింగ్ పరికరాలను కూడా కనిపెట్టలేకపోయారు. అప్రూవర్ గా మారేందుకు మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు సిద్ధమయ్యారని ప్రచారం జరిగింది. కానీ ఆయన అమెరికా నుంచి రాలేదు. ట్యాపింగ్ గురించి ఆధారాలు సేకరించడం దాదాపు అసాధ్యం కాబట్టే ఆయన ధైర్యంగా రాలేదని అమెరికాలోనే ఉన్నారని అంటున్నారు. ట్యాపింగ్ విషయంలో నిందితులు అప్రూవర్లుగా మారి పరికరాలు ఎక్కడ్నుంచి తెప్పించారు.. ఎవరు తెప్పించారు అనే విషయాలు కనిపెట్టి.. ఆ పరికరాలను స్వాధీనం చేసుకోగలిగితే కొంత మేర ట్యాపింగ్ ను నిరూపించడం సాధ్యం అవుతుందన్న వాదన ఉంది. కానీ ఆ ప్రయత్నాలు ఇంత వరకూ ఫలించలేదు. రవిపాల్ అనే సాంకేతిక నిపుణుడు మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని అంటున్నారు. ఇంత వరకూ ఆయనను పిలిపించలేకపోయారు. ట్యాపింగ్‌ను నిరూపించలేకపోవచ్చు కానీ.. ట్యాపింగ్ చేసి వారు చేసిన అక్రమాల విషయంలో మాత్రం.. నిరూపించడానికి అనేక ఆధారాలు లభించే అవకాశం ఉంది. అక్రమాస్తుల్ని నెలుగులోకి తెచ్చి.. వాటిని సాక్ష్యాలు చూపించవచ్చు. ఏసీబీ కేసులు.. ఇతర ఏజెన్సీల ద్వారా దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చవచ్చు. ఇప్పటి వరకూ ఆ కోణంలోనే విచారణ జరుగుతోంది కానీ.. నిజంగా ట్యాపింగ్ వరకూ కేసులు రాలేదు. అయితే నేర పరిశోధనలో ఏదీ అసాధ్యం కాదు.

## ఘనంగా డా,,హెడ్గేవార్ జయంతి వేడుకలు

హైదరాబాద్,ఏప్రిల్10,(ప్రజా కలం ప్రతినిధి)

కేశవ స్మృతి సంవర్ధన్ బర్కతపుర కేశవ నిలయం వారి ఆధ్వర్యంలో

హైలెట్ డ్రైవింగ్ స్కూల్ బాగ్ లింగంపల్లిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ వ్యవస్థాపకులు డా,,హెడ్గేవార్ వారి జయంతి సందర్భంగా సమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి, కోశాధికారి రామచంద్ర,హైలెట్ డ్రైవింగ్ స్కూల్ యజమాని ఉపేందర్,కొప్పురపు బాలయ్య సమితి కార్యకర్తలు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు.ఈ సందర్భంగా హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ ను స్థాపించి దేశానికి చేసిన సేవను గురు చేశారు.

## మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గంలోని ఏర్గట్ల మండలం

తొర్తి గ్రామానికి చెందిన శెటుపల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల రాజారెడ్డి గారి తల్లి మరణించడంతో బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం రోజున తొర్తి గ్రామానికి వెళ్లి రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

# కేజ్రీవాల్ కు హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొంటూ అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను.. ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలనే ప్లాన్ బెడిసి కొట్టింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. తీహార్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్న ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలంటూ ఇటీవల ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసేందుకు ఓ వ్యక్తి ముందుకు వచ్చారు.. దానిని స్వీకరించేందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. అంతేకాదు ఢిల్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగాలా? వద్దా? అనేది అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత నిర్ణయమని కోర్టు ప్రకటించింది. "ఈ విషయంపై రాజ్యాంగ నిపుణులను మీరు సంప్రదించాలి. కొన్నిసార్లు వ్యక్తిగత ప్రయోజనం అనేది జాతీయ ప్రయోజనాల పరిమితికి లోబడి ఉండాలి. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలా? వద్దా? అనేది అరవింద్ కేజ్రీవాల్ చేతిలో ఉంది. రాష్ట్రపతి లేదా గవర్నర్ పరిపాలనను కోర్టులు ఎప్పుడైనా విధించాయా? అలాంటి ఉదాహరణలు ఏమైనా ఉన్నాయా?" అని న్యాయస్థానం ఫిర్యాదుదారుడిని అడిగింది.తీహార్ జైల్లో విచారణ ఖైదీగా అరవింద్ కేజ్రీవాల్ కొద్దిరోజులుగా ఉంటున్నారు. ఆయనను ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్త ఇటీవల ఢిల్లీ కోర్టులో ఫిర్యాదు చేశారు. దానిని స్వీకరించినందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. దీంతో విష్ణు గుప్తా తన ఫిర్యాదును లెఫ్టినెంట్ గవర్నర్ ఎదుట దాఖలు చేస్తానని పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణంలో అభియోగాలు మోపుతూ గత నెల 21న అరవింద్ కేజ్రివాల్ ను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఢిల్లీలో పరిపాలన గాడి తప్పింది. అందువల్లే కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవలసిన అవసరం ఉందని విష్ణు గుప్తా తరపు న్యాయవాది పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతిని సంప్రదించాలని ఢిల్లీ హైకోర్టు ప్రకటించింది. " ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని మేము ఎలా చెబుతాం? దానిని చెప్పడానికి లెఫ్టినెంట్ గవర్నర్కు పూర్తి అధికారం ఉంది. లెఫ్టినెంట్ గవర్నర్ కు పూర్తిస్థాయిలో సమర్థత ఉంటుంది. ఆయనకు మా గైడ్లైన్స్ అవసరం లేదు. చట్టానికి లోబడి లెఫ్టినెంట్ గవర్నర్ పని చేస్తారు" అని పేర్కొంటూ విష్ణుగుప్త పిటిషన్ ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఫలితంగా అరవింద్ కేజ్రీవాల్ కు స్వల్ప ఊరట లభించినట్టయింది.ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని అరవింద్ కేజ్రీవాల్ కు వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు కావడం ఇది రెండవసారి.

## మహిళ దారుణ హత్య

రంగారెడ్డి : శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ లో యాదమ్మ అదృశ్యం విషాదాంతంగా ముగిసింది. దేశపాక శంకరయ్య అనే వ్యక్తి యాదమ్మను కిరాతకంగా హత్య చేసాడు. యాదమ్మను హత్య చేసి సంఘీగూడ వద్ద వ్యవసాయ పొలంలో పాతిపెట్టాడు. హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసులు తేల్చారు. మార్చి 27వ తేదీన పాల్మకుల్ ఇంటి నుండి శంషాబాద్ లోని రాల్లగూడ లో కోడలు ఇంటికి వెళ్తున్నట్లు యాదమ్మచెప్పి వెళ్లింది. తొమ్మిది రోజులైనా ఆచూకీ లభ్యం కాకపోవడంతో శంషాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసారు. 27వ తేదీన అదృశ్యమైన రోజునే యాదమను హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారుర. యాదమ్మ ను పాతిపెట్టిన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని వెలికి తీసి పోస్టు మార్టం నిర్వహించారు.

## తమ పార్టీ అధికారంలోకి వస్తే 25 గ్యారంటీలను అమలు చేస్తాం

జైపూర్ : తమ పార్టీ అధికారంలోకి వస్తే 25 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. శనివారం జైపూర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్యారంటీలను అమలు చేస్తామని తాము హామీ ఇచ్చామని.. ప్రధాని మోడీలా తాము అబద్దాలు చెప్పడం లేదన్నారు. మోడీ అనేక గ్యారంటీలను ప్రకటించారని, ఇప్పటివరకు ఆయన ఏ గ్యారంటీని పూర్తిగా అమలు చేశారని మిమ్మల్నీ అడగాలనుకుంటానన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ.. గత 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని.. మరి, 20 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? లేదా? అని ప్రజలనుద్దేశించి ఖర్గే అడిగారు.బెదరింపులతో ప్రతిపక్ష నేతలు బిజెపిలో చేరుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ అన్నారు.

## ప్రధానోపాధ్యాయులు సమావేశం

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 10

ఏర్గట్ల మండలంలోని పన్నెండు అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల పరిధిలోని వీవోలతో మండల విద్యాధికారి ఆంధ్రయ్య మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం

సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇట్టి పనుల నాణ్యతలను గురించి ఏఈ నాగేశ్వర్ రావు వివరించారు. వీవోల సమన్వయంతో పనుల నిర్వహణను గురించి ఆయన మాట్లాడారు కార్యక్రమంలో ఎంపీవో శివ చరణ్, ఏపీఎం శ్యామ్, మండల నోడల్ అధికారి ఆనంద్ రావు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మునీరొద్దీన్, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మొక్కలు నాటిన వనజీవి

ఖమ్మం : ఆరోగ్యం సహకరించకపోయినా అలుపెరగని యోధునిలా మొక్కలు నాటుతూనే దరిపల్లి రామయ్య. దరిపల్లి రామయ్య అంటే టక్కున గుర్తు రాకపోవచ్చు కానీ .. ఎవ్వరికీ పరిచయం చేయనక్కర్లేని ఆయనే వనజీవి రామయ్య.జనంలో వనం ఉండటం కాదు.. వనంలోనే జనం ఉండాలి." అనే సూక్తిని మనసా, వాచా, కర్మణా నమ్మి నేటికీ ఆచరిస్తున్న మహోన్నత వనజీవి మన దరివల్లి రామయ్య. ఎమ్మెల్యేగా గెలిస్తే ఐదేళ్ల పాటు సంపదని పోగేసుకోవాలని ఆలోచిస్తారు. మంత్రి పదవి చేజిక్కితే ముని మనవళ్ల వరకు తరతరాలు కూర్చుని తినాలని స్కెచ్ వేస్తారు. ఇది లోకం పోకడ.అయితే దరిపల్లి రామయ్య "మొక్క"వోని అకుంఠిత దీక్షకు కేంద్ర ప్రభుత్వమే మెచ్చి "పద్మశ్రీ"ని ప్రధానం చేసింది. అంతటి గొప్ప కిరీటం నెత్తిన ధరించిన్నప్పటికీ ఆయన గర్వాన్ని వీడి ఇంకా మొక్కలు నాటుతూనే ఉండటం గొప్ప విశేషం. ఆయన జీవనపర్యంతం ఇప్పటికి కోటి మొక్కలకు పైగా నాటారంటే బొరా.! అనక మానరు."చెట్లను పెంచండి.. ఆరోగ్యకరమైన పచ్చటి వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పంచండి.." అంటూ 92 ఏళ్ల వయసులోనూ ఆయన కొత్త కొత్త మొక్కలకు అంకురార్పణ చేస్తూనే ఉన్నారు.మూడు పదుల వయసొస్తేనే మోకాళ్ళు సహకరించని ఈ మందుల కాలంలో తొమ్మిది పదుల వయసు మీరినా తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సమాజం కోసం పోరాడుతున్నారు దరిపల్లి రామయ్య. ఆయన నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా ఎదిగి పచ్చదనాన్ని పంచుతుంటే రోడ్డు విస్తరణ క్రమంలో నరికి వేస్తుంటే మౌనంగా ఆ వేదనను భరించారు రామయ్య. అయినా కుంగిపోకుండా ఎక్కడి నుంచో కొత్త కొత్త విత్తనాలను తీసుకొచ్చి వాటికి మొక్కలుగా పురుడు పోస్తున్నారాయన. తన తుది శ్వాసను వదిలే వరకు మొక్కలు పెంచడమే తన పని అంటూ ముందుకు సాగుతున్నారు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య.సమాజంలో చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తూ తాను పెంచిన చెట్లు ఎందరికో ఫలాలను, నీడను ఇస్తుంటే చూసి మురిసిపోతుంటాడు. అంతేకాకుండా ఒంట్లో శక్తి ఉన్నంతసేపు ఏదో ఒక కొత్త మొక్కని నాటడమే తనకు ఇష్టమని చెబుతారాయన.పద్మశ్రీ అవార్డు గ్రహీత అయినా ఎప్పుడూ రోడ్డు వెంట ఏదో ఒక మొక్కను నాటుతూ ఒక సామాన్యుడిలా కనిపిస్తారు రామయ్య. ఆయన ఇంటికి ఎవరొచ్చినా ఒక మొక్కను బహుమతిగా ఇవ్వడాన్ని ఆనవాయితీగా మార్చుకున్నారు. దీన్నిబట్టి ఆయనకి మొక్కల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ప్రతి వేసవిలో రామయ్య వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడ దొరికే విత్తనాలను సేకరించి వాటిని వర్షాకాలంలో చల్లి కొత్త మొక్కల పెంపకానికి ప్రయత్నిస్తూ ఉంటారు.తన కృషిలో కుటుంబ సభ్యుల సహకారంతోపాటు తన భార్య జానమ్మ ఎప్పుడూ తోడునీడగా నిలుస్తుందని చెబుతారు. మొక్కలను పెంచి రేపటి సామాజహితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రామయ్య చివరికి వారి కొడుకులు, మనవరాళ్లకు సైతం చెట్ల పేర్లను పెట్టుకోవడం విశేషం.దరిపల్లి రామయ్య కృషి ని కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. కోటి మొక్కలు నాటిన మహా మనిషిగా ఆయన్ను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా రామయ్య ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు.గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా దరిపల్లి రామయ్యను రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. "ఒక గుడి లేక బడి ఎక్కడైనా ఒక మొక్క నాటండి." అనే నినాదంతో భావి తరాలకు మెరుగైన ఫలాలను

అందించాలన్న సంకల్పంతో నేటి యువత మందుకెళ్ళాలనే సత్ సంకల్పాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లి నర్సరీల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చిందిఅలాగే రామయ్య కృషి అసామాన్యమని ఆయనకు మరింత గుర్తింపు అవసరమని వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం 6వ తరగతిలో వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చడం గొప్ప పరిణామం. అడవులు అంతరించిపోతున్న ఈ తరుణం లో రేపటి సామాజాహితం కోసం, వన్య జీవుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యంగా ముందడుగు వేయాలని రామయ్య పిలుపునిస్తుంటారు.ఆయన పిలుపుని సవీకరించేవారు వాస్తవానికి నూటికి ఒక్కరు కూడా లేకపోవచ్చు. అయినా ఆయన కుంగిపోరు. మండుటెండని సైతం లెక్క చేయకుండా ఆయన నాటిన మొక్కలకు ప్రాణం పోసేందుకు నీటిని బండిపై మోసుకెళ్లి పోస్తారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలోనూ ఆయన అలసట ఎరుగకుండా విత్తిన విత్తులకు నీళ్లు పోస్తూనే ఉన్నారు.విత్తనాల్ని వాటిని మొక్కలుగా మార్చేందుకు తహతహలాడుతున్నారు. తాగేందుకే నీరు దొరకని ఈ గడ్డు పరిస్థితుల్లో తన బండి చుట్టూ నీటి క్యాన్లు కట్టుకొని మొక్కలకు నీరు పోసి బతికించడం కోసం వడుతున్న తాపత్రయానికి ప్రతి ఒక్కరూ హాట్సాఫ్ చెప్పక తప్పదు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 10

ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన పలువురు భారాస నాయకులు బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల జడ్పీటీసీ సభ్యులు గుల్లే రాజేశ్వర్ మరియు భారాస మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సున్నపు అంజయ్య, ధమ్మన్నోళ్ళ శ్రీను, అన్వర్ లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఈరవర్తి అనిల్, స్టేట్ కో-ఆపరేటీవ్ యూనియన్ లిమిటెడ్ సంస్థ అధ్యక్షులు మనల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో నిజామాబాద్ లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగా ప్రసాద్, డీసీసీ డెలిగేట్ జీవన్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి రవి, బాల్కొండ,మెండోరా,వేల్పూర్ మండలాల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ముత్యం రెడ్డి,నర్సారెడ్డి,రేండ్ల రమేష్, రొక్కెడ సంజీవ్,గణేష్ ,జుంగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గేటు మారిస్తే ఫేటు మారుతుందా..

హైదరాబాద్ : తెలంగాణలో సెంటిమెంట్లు, వాస్తులు, పూజలు, యాగాలను ఎక్కువగా నమ్మే పొలిటీషియన్ లీడర్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. తను తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని ముహూర్తం ప్రకారమే ప్రకటిస్తారు. ఎన్నికల వేళ యాగాలు, హోమాలు చేస్తారు. తన లక్కీ నంబర్ 6కు అనుగుణంగానే పనులు చేస్తారు. చివరకు తెలంగాణలో జిల్లాలను కూడా ఆయన అలాగే పునర్విభజన చేశారు. అంటే కేసీఆర్‌కు వాస్తు, లక్కీ నంబర్, పూజలపై ఎంత నమ్మకమో అర్థం చేసుకోవచ్చు. ఇక పాత సచివాలయానికి వాస్తు దోశం ఉందని రూ. 1000 కోట్లతో కొత్త సచివాలయమే కట్టించాడు. కానీ ఇన్ని చేసినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓడిపోక తప్పలేదు.ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మరోమారు వాస్తు దోషాలనను వెతుక్కుంటున్నారు. పదేళ్లు బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి అంతకుముందు 14 ఏళ్లు తెలంగాణ ఉద్యమాన్ని నడిపించడానికి కారణమైన తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం ఉన్నట్లు ఇప్పుగు గుర్తించారు. భవనంకు వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకల కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణమని పండితులు గులాబీ బాస్‌కు సూచించారట. దీంతో వాస్తును ఎక్కువగా నమ్మే కేసీఆర్ ఇప్పుడు బీఆర్ఎస్ భవన్‌కు మార్పులు చేస్తున్నారు. ఈశాన్యం నుంచి రాకపోకలు సాగేలా మార్పులు చేయాలని ఆదేశించారు. దీంతో కార్యాలయ సిబ్బంది మార్పులు చేస్తున్నారు.ఇదిలా ఉండగా హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో కేసీఆర్ తెలంగాణ భవన్ నిర్మించారు. నిర్మాణ సమయంలోనే పూర్తి వాస్తు ప్రకారం చేపట్టారు. ఈ భవనం తూర్పు అభిముఖంగా ఉంది. అయితే, ప్రవేశ ద్వారం వాయువ్యం నుంచి ఉండడం సరైంది కాదని, ఈశాన్యం నుంచి ఉండాలని పండితులు తాజాగా సూచించారట. దీంతో మార్పులు చేయిస్తున్నారు. వాస్తు ప్రకారం మార్పులు చేసిన తర్వాతనే తెలంగాణ భవన్‌లో అడుగు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు గులాబీ భవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక భారత రాష్ట్ర సమితి ఇప్పుడు తెలంగాణలో తీవ్ర సంక్షోభంలో ఉంది. ఈ సమయంలో వాస్తు మార్పులు మొదలు పెట్టారు.ఈ వాస్తు మార్పులు పార్టీకి ఊరటనిస్తాయని కేసీఆర్ భావిస్తున్నాట.మార్పులతో పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని కేసీఆర్ ధీమాతో ఉన్నారని సమాచారం. గేటుతోపాటు భవనంలో పార్టీ కార్యాలయంలో ఇంకొన్ని మార్పులు చేస్తారని తెలుస్తోంది. అయితే ఇన్నాళ్లూ లేని దోషం ఇప్పుడెలా వచ్చిందని గులాబీ నేతలే ఆశ్చర్యపోతున్నారు. రెండుసార్లు బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ఈ కార్యలయంలో నిర్వహించిన సమావేశాలే కారణం.

# నేను చేసిన పనులే స్వాగతం పలుకుతున్నాయి

## - సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ : కొండా

హైదరాబాద్ : చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఐదేళ్ల క్రితం వరకు నేను చేసిన అభివృద్ధి పనులే ఇప్పుడు నన్ను పలకరిస్తున్నాయన్నారు బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలంలో ఆయన పర్యటించారు. సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు తాను ఎంపీగా ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా చేవెళ్ల పరిధిలోని సుమారు 400 గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని ఆయన గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఇప్పటి ఎంపీ సామాన్య ప్రజలను పట్టించుకోలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఇక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేదలు, ముసలి వాళ్ళు, మహిళలు తమకు పెన్షన్ సరిగ్గా అందడం లేదని వాపోతున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఐదుగ్యారంటీలు, ఆరు గ్యారంటీలు ప్రజల పలిట చెంప దెబ్బలుగా మారాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేశారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొలువు తీరబోతోందని ఆయన భీమా వ్యక్తం చేశారు. మొయినాబాద్ మండలంలోని చంద్రాయన్ పల్లి, కోల్ కొండ, అమ్రాదికుర్దు, మేకవనంపల్లి, రాళ్లగుడిపల్లి, టేకులపల్లి, మల్లారెడ్డి గూడెంలో ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది, ఇందులో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం )**

ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రంజాన్ ( ఈదుల్ ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రంతో 30 రోజుల పాటు ఉన్న కఠోర ఉపవాస దీక్షలు విరమించి,గురువారం నాడు పండుగ జరుపుకోనున్న ముస్లింలకు సబితమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త బాటలో నడుస్తూ,సమాజంలో పేదల ఆకలి బాధలు తెలుసుకుని, దాన ధర్మాలు చేస్తూ దయాగుణం,సేవ,శాంతితో ముందుకు వెళ్ళటం గొప్ప విషయం అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఆధ్యాత్మిక వాతావరణంలో చిన్న, పెద్ద, ధనిక, పేద అనే తేడాలు లేకుండా ఉపవాస దీక్షలు ఉండటం గొప్ప విషయం అని పేర్కొన్నారు.ఈద్ ను ముస్లింలు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని,రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మర్రి నిరంజన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు జమ్మ రాజు

ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, ఏప్రిల్ 10, (ప్రజా కలం)

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ ఆదిబట్ల

మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మర్రి నిరంజన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు జమ్మ రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆడిబాట్ల మున్సిపాలిటీ ని అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మరాజు శ్రీహరి గౌడ్ బండారి రాజశేఖర్, రెడ్డి, చేగురి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,ఆదిబట్ల, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ అయిన సందర్భంగా, ఉగాది పండుగ గా సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

ని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గోపాల్ గౌడ్, కౌన్సిలర్లు హరి దాస్ గౌడ్, రాంరెడ్డి జమ్మ రాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయ ప్రతిష్టాపన మహోత్సవం.

వాజేడు ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి)ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శ్రీ కోదండ రామాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ది 11.04.2024 నుండి13.04.2024 వరకు ఘనంగా నిర్వహించడానికి గ్రామస్తులు వేద పండితులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.13వ తేదీన శనివారం ఉదయం 08-31 నిమిషాల సుముహూర్తమునకు యంత్ర విగ్రహ ప్రతిష్ట అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టలు కలవు.10 గంటలకు కాలన్యాసములు, హోమములు, రుద్ర హోమం, దిష్టిస్థాపన 12 గంటలకు మహా నైవేద్యం, మంత్రపుష్పమంగళ నీరాజనం కలవు. కార్యక్రమాల అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుంది.కావున ప్రజలందరూ ఈ యొక్క మహోన్నతమైన కార్యక్రమంలో పాల్గొని ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలను వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ కోదండ రామాలయ ఆలయ కమిటీసభ్యులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

### - రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం కలిసి పని చేయాలి
### - మాజీ ఎమ్మెల్యే కిచ్చేనా గారి లక్ష్మి రెడ్డి
### -కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం కలిసి పని చేయాలని కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 200 వందల మంది కార్యకర్తలు దన్నారం బాచుపల్లి ,బ్యాగరి కంచ, వావిల్లా కుంట తండా కు చంద్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజక వర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేనా గారి లక్ష్మ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ లో రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం గా పని చేస్తామని తెలియ జేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇనఫ్రాసక్టర్ చైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి, పీసీసీ మెంబర్ దెప భాస్కర్ రెడ్డి, ప్రచార కమిటీ మెంబెర్ మజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి బడంగ్ పేట్ మేయర్ పీసీసీ మెంబర్ చిరిగింత నరసింహ రెడ్డి, పీసీసీ సెక్రటరీ ఎలమేటి అమరేందర్ రెడ్డి, మాజీ మండల్ అధ్యక్షులు సభవత్ కృష్ణ నాయక్, మాజీ గ్రంధాలయ చైర్మన్ కప్పటి పాండు రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ లు మీడుదల శేఖర్ రెడ్డి,చిర్ర సాయిలు, అనేగోని. పాండు గౌడ్ మాజీ ఎంపీటీసీ హన్మంత్ రెడ్డి సినియిర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సరికొండ జగన్, విష్ణు వర్ధన్ రెడ్డి, కోలన్ విగ్నేష్ రెడ్డి, మట్ట మల్లయ్య, పాల మల్లేష్ యాదవ్, సభవత్ గణేష్ నాయక్,నీలం యాదగిరి, పిట్టల పర్వతాలు, ధనరాజు, తదితరులు పాల్గొన్నారు, పార్టీ లో చేరిన నాయకులు దన్నరం మాజీ ఉప సర్పంచ్ మంద నర్సింహా మాజీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ జరుపుల రుప్ల నాయక్ పర్వతలు యాదవ్, శ్రీకాంత్, నగేష్, రాజప్ప,రాజు గణేష్, రమేష్,గోపి,కిరణ్ తదితరులు చేరడం జరిగింది.

## లయన్ నాగేందర్ సేవలు అభినందనీయం

### - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్:10 ఏప్రిల్ 2024
( ప్రజా కలం ప్రతినిధి )

లయన్ నాగేందర్ సేవలు అభినందనీయం అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. బుదవారం గజ్వేల్ పట్టణం లో సెయింట్ జోసెఫ్ స్కూల్ ఎదురుగా ఏ ఎన్ ఆర్ ట్రావెల్స్ ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న చలివేంద్రం ( కూల్ వాటర్) కేంద్రం నందర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఎండా కాలంలో చల్లటి నీటిని స్వంత ఖర్చుతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రోడ్డు లో తిరిగే వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ వారి ఆధ్వర్యంలో ఉచిత మంచినీరు అందిస్తున్న ఏ ఎన్ ఆర్ ట్రావెల్స్ అధినేత లయన్ అమర నాగేందర్ సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు. అలాగే ఏ ఎన్ ఆర్ గ్రూప్ సభ్యులను, లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు అనంతరం లయన్ నాగేందర్ ను శాలువాతో సత్కరించి సమాజానికి మరిన్ని సేవలు అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లయన్ ఉప్పల మెట్టయ్య, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్త, గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భద్రయ్య,ప్రజ్ఞపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూర ఆంజనేయులు, ఐవిఎఫ్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, సిద్దిపేట శ్రీనివాస్, నాగేంద్రం ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రానున్న పార్లమెంటు ఎన్నికల్లో.... బీజేపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన బీజేపీ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలని ఎల్లారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ క్యాండిడేట్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు.

బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన, బూత్ బూత్ కు ప్రజలకు వివరించాలన్నారు. అలాగే జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ సైతం ఎంపీగా ఉండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రచారం చేయాలని సూచించారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి కచ్చితంగా భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవేందర్, జిల్లా నాయకులు బాలకిషన్, ఎస్ఎన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలు, మండల జనరల్ సెక్రెటరీ నరేష్ పట్టణ అధ్యక్షులు సతీష్, పట్టణ జనరల్ సెక్రెటరీ రాజేష్, యువమోర్చా మండల అధ్యక్షులు మహేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంగారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చిరంజీవులు, కాశిరామ్, నీల సిద్దు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల హనుమాన్ ఆలయంలో బీజేపీ నేత వీఎస్ఆర్ ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో ఇటీవలే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించిన బాల హనుమాన్ ఆలయంలో బుధవారం బిజెపి నేత వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల హనుమాన్ ఆలయానికి ధనవంతుగా ధ్వజస్తంభాన్ని విరాళంగా ఇవ్వడం అదృష్టం అన్నారు. గ్రామస్తులు ఐక్యమత్యంగా ఉండి ఆలయాన్ని సుందరంగా నిర్మించడం అభినందనీయమన్నారు. ముమ్ముందు కూడా గ్రామానికి, గ్రామస్తులకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవేందర్, చిరంజీవులు, స్థానిక మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వినోద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహేందర్, నర్సింలు, వినోద్, నాగరాజు, సూర్యప్రకాష్, సాయిలు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ తండాలో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం.

### - ఐదు నివాసపు గుడిసెలు దగ్ధం
### - బాధితులను పరామర్శించిన జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తండా లో బుధవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ తో ఐదు నివాసపు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం

తెలుసుకున్న జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాద తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో మజా పడతాలు నాయక్, ప్రకాష్ నాయక్ , నారాయణ నాయక్, బదల్ సింగ్ నాయక్ , నడ్చోడ్ నాయక్ లు నివాసం ఉంటున్న గుడిసెలు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమయ్యాయి. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వినోద్ గౌడ్

### - పట్టణ యూత్ కమిటీ అధ్యక్షుడిగా కంచం సిద్ధిరాములు
### - అనుబంధ విభాగాల కమిటీల ఎంపిక

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వినోద్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కురుమ సాయిబాబా, పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ కలసి పట్టణ కమిటీ, యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఇంతియాజ్, అశోక్ , ప్రధాన కార్యదర్శిగా వహీద్, కార్యదర్శులు



గా అంజన్న, సుధాకర్, కోశాధికారి గా ప్రసాద్ గౌడ్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నీల రవి, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు గా వసీం, ఉపాధ్యక్షులుగా రషీద్, పట్టణ BC సెల్ అధ్యక్షులుగా శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మామిడి చిరంజీవులు,పట్టణ SC సెల్ అధ్యక్షులుగా ఎల్లుబాబు, ఉపాధ్యక్షులుగా అల్లం రాములు, పట్టణ ST సెల్ అధ్యక్షులు గా రుడవత్ సర్దార్, ఉపాధ్యక్షులు గా అజ్మీరా సంతోష్ లు ఎన్నికయ్యారు.

పట్టణ యూత్ కమిటీ కార్యవర్గం....

ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ కమిటీ అధ్యక్షులు గా కంచం సిద్ధిరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తలారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, షేక్ పాషా,నజీబ్, ప్రధాన కార్యదర్శి గా క్రైమ్ రమేష్, కార్యదర్శులుగా కిరణ్, అజయ్ కుమార్,సుమేర్ లు ఎన్నికయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ పదవులు అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఉగాది పురస్కరించుకొని ప్రత్యేక పూజలు

**మల్కాజిగిరి,ఏప్రిల్ 10,(ప్రజా కలం ప్రతినిధి)**

ఆనంద్ బాగ్ ఆర్ యు బి ప్రక్కన గల సాయిబాబా మందిరము నందు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా శ్రీ సాయిబాబా వారికి ఉదయం అభిషేకము, నూతన వస్త్రములు అలంకరణ,పుష్పార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారని ఆలయ కమిటీ సభ్యులు,పూజారి సత్య పండిత్ తెలిపారు.

# వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని లోకల్ బాడీస్ అడిషనల్ అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు .బుధవారం తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా ,గోగుల గుట్ట తండా, పర్రె బాయి తండా, పెద్ద తండా,

బిలియా నాయక్ తండ ,మల్కాపూర్ గ్రామాల్లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో వేసవికాలంలో ఎక్కడ నీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సమస్య వచ్చిన ఎడల సకాలంలో స్పందించి చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు . మోతీరామ్ తండాలో అద్దె బోర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మండల స్పెషల్ ఆఫీసర్ జనుకల శ్యాంసుందర్, డిపిఓ సునంద, ఎంపీడీవో పి .ఝాన్సీ లక్ష్మీబాయి,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ సాయి, మిషన్ భగీరథ సూపర్వైజర్లు, సిబ్బంది, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు - ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఏప్రిల్ 11 ప్రజాకలం:మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు నిలుస్తాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుదవారం

పవిత్ర రంజన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తర్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో 41రోజు ఉపవాసదీక్షలు చేసి, దెశ ప్రజలంత సుఖ సంతోషాలతో పిల్ల పావలతో,ఉండాలని,ప్రశాంతమైన వాతావరణంలో వండుగ జరుపుకోవాలని,ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి,ఎంపీటీసీలు కుందారపు యశోద,పల్లర్ల బ్యాగ్యమ్మ రాజు,బాతరాజు నర్సింహ,మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య,పబ్బు ఉపేందర్ బోస్,గరిసె రవి,కుంభం విద్యాసాగర్ రెడ్డి, బెలిదే నాగేశ్వర్, రసూల్,మాజిద్ కమిటీ అధ్యక్షుడు అఖిల్ పాష, అఫీజ్,షేక్ షరీఫ్, సమాద్,జిలానీ, రవుఫ్,సైదాని,తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు జమా మసీదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు

భూదాన్ పోచంపల్లి: ( ప్రజా కలం)

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జమా మసీదులో కాంగ్రెస్ పట్టణ,మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాని పురస్కరించుకొని ముస్లింలకు ఇస్తారు విందుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు తడక వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, కిసాన్సల్ మరి నర్సింహారెడ్డి, పట్టణ మండల శాఖల అధ్యక్షులు భారత లవ్ కుమార్, పాక మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, సయ్యద్ సాదిక్ ఆరిఫ్ ,షరీఫ్ ,అజ్గర్, అజస్, అబ్బాస్ అన్వర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో పలు అభివృద్ధి పనులకై కాలనీలో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే గాంధీ

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: ఏప్రిల్ 10

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం కాలనీ లో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాల లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది అని, తక్కువ ప్రెజర్ తో మంచి నీరు వదులుతున్నారు అని, సరిపడా మంచి నీరు విడుదల చేయడం లేదు అని, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం అని ఎమ్మెల్యే కు కాలనీ వాసులు విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇందిరా హిల్స్ కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరి స్తానని,జలమండలి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించడం జరిగింది, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, మంచి నీటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ (UGD) పైప్ లైన్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయేలా చేస్తామని, కాలనీ క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికి అక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగినది.అదేవిధంగా కాలనీల లో నెలకొన్న వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగింది. సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని, ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజు, మల్లేష్, పద్మారావు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు చేపట్టాలి

-జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ప్రజా కలం ):

రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండా తీవ్రత ఎక్కువగా ఉండే సమయాలలో నేరుగా సూర్య కిరణాలూ తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో బుధవారం జాతీయ కార్యక్రమం వాతావరణ మార్పు మరియు మానవ ఆరోగ్యంపై అనే అంశం పై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రఘునాథ స్వామి తో కలిసి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, నేరుగా సూర్య కిరణాలూ తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య, విద్య, డిసాస్టర్ మానెజ్మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశు సంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ, కాలుష్య నివారణ, మున్సిపల్ కమీషనర్ శాఖల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. బయటికి వెళ్లే ప్రతి ఒక్కరు తలా పై టోపీ, టవల్ ధరించాలని, ఓ ఆర్ ఎస్ పౌడర్ కలిపిన నీటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి, పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణి చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికీ శీతల పానీయాలు కాకుండా , మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ఉండే ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం వడ దెబ్బ నుండి రక్షించుకుందాం అనే గోడ పత్రికను అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివ రావు, డి ఏ ఓ రేఖ, డి జి డబ్ల్యూ ఓ రేవతి, డి డబ్ల్యూ ఓ కృష్ణ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

వలిగొండ ఏప్రిల్ 11 ప్రజాకలం:మండల పరిధిలోని సుంకిశాల గ్రామనికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి చెరుకు శివ్వయ్య గౌడ్, మోగిలిపాక నర్సింహ,ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టికి చెందిన 200 మంది భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నామని, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోలెపల్లి స్వామి,ఎండోమెంట్ డైరెక్టర్ బాలక్రిష్ణ,మాజీ పాల సంఘం చైర్మెన్ రాచమల్ల శంకరయ్య,పాల సంఘం చైర్మెన్ పరమేష్,ఈతాప రాములు,పోలేపల్లి వీరాస్వామి,బొక్క బుచ్చిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# షేర్ కుర్మా కు సరిపడా పాలు సేమియా తదితర సామాగ్రి పంపిణీ.

సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 10.ప్రజా కలం.

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో షాదీ ఖానా దగ్గర రంజాన్ సందర్భంగా పేద ముస్లిం సోదరి సోదరీమణులకు,షేర్ కుర్మాకు సరిపడా సేమియా,పాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో దండిగుల నగేష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండలం మాజీ అధ్యక్షుడు ఎండి నవీన్ షరీఫ్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ఎండి మూసా ఖాన్, అంద యాదయ్య, జక్కా నాగ భూషణ్, మాజీ వార్డ్ నెంబర్ ఎండి ముస్తఫా ఖాన్, గునిగంటి రాజు, చిలువేరు శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, మదర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షలతో పేదవారికి సహాయం అందించడమే 'రంజాన్ ' యొక్క ముఖ్య ఉద్దేశం:

-జిల్లా కో అప్టెడ్ మెంబర్ డాక్టర్ మహ్మద్ జాహిరుద్దీన్

శామీర్ పేట, ఏప్రిల్10(ప్రజా కలం): ఉపవాస దీక్షలతో పేదవారికి సహాయం అందించడమే 'రంజాన్ ' యొక్క ఉద్దేశం అని జిల్లా కో అప్టెడ్ మెంబర్ డాక్టర్. మహ్మద్ జాహిరుద్దీన్ బుధవారం ఓ ప్రకటన ద్వారా అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోనీ ముస్లిం సోదర సోదరిమనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, వారు మాట్లడుతూ... ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ఆనందంతో, సుఖసంతోషాలతో నిర్వహించు కోవాలని అన్నారు .రంజాన్ అంటే కేవలం ఉపవాసం మాత్రమే కాదు, ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం, పేదలకు సహాయం చేయడం వంటివి రంజాన్ మాసంలో ముస్లింలు నిర్వహిస్తారని తెలిపారు. ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ కల్పిస్తుందని వారు తెలియజేసారు.

# మైనార్టీ ఎన్నికల పర్యవేక్షకులు గౌస్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

శామీర్ పేట, ఏప్రిల్ 10 (ప్రజా కలం) : కులమతాలకు ప్రతీక ఇఫ్తార్ విందులని రాష్ట్ర అజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ అన్నాడు. బుధవారం రాత్రి శామీర్

పేట మండలం తూముకుంట లోని మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ ఎన్నికల పర్యవేక్షకులు గౌస్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీబుద్దీన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు కులమతాలకతీతంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగలని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పలువురు హిందువులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ సెంటర్ స్కూల్లో రంజాన్ వేడుకలు

శామీర్ పేట, ఏప్రిల్ 10 (ప్రజా కలం ): శామీర్ పేట మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో రంజాన్ వేడుకలు

బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి స్నేహబంధంతో ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏళ్ల తిరుపతి రెడ్డి పాల్గొని కులమతాలకు సంబంధం లేకుండా అందరూ స్నేహబంధాలతో కలిసి ఉండాలని తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ ఏళ్ల వరప్రసాద్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు విద్యార్థిని విద్యార్థి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి గ్రేస్ , గౌసియా, స్కూల్ అధ్యాపకు బృందం పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రావిరాల గ్రామంలో ఉగాది వేడుకలు

### సమతా సేవా సొసైటీ

### ఫౌండర్ చైర్మన్ గోనెమోని మంజు కుమార్

**మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)**

సమతా సేవా సొసైటీ ఆధ్వర్యంలో రావిరాల గ్రామంలో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. సమతా సేవా సొసైటీ గోనెమోని మంజు కుమార్ పాల్గొని ఉగాది వేడుకలు నిర్వహించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం పండగను సాంప్రదాయంగా గ్రామ పెద్దలతో సమక్షంలో ఉగాది పచ్చడి అందరికీ పంచుతూ సంతోషంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా గ్రామ పెద్దలకు సన్మానం చేయడం జరిగిందని కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పి వెంకటేష్, నక్క రాములు, ఎస్ నరసింహ, ఈదుల కంటే నరసింహ, వెంకటరమణ చాకలి నరసింహ, ఆకుల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12 గంటల వరకే మున్సిపల్ కార్మికులతో పని చేయించాలి

### శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతిపత్రం

### నీరటి మల్లేష్,యూనియన్ శంషాబాద్ అధ్యక్షుడు ప్రవీణ్

**శంషాబాద్, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికులతో 12 గంటల వరకే పని చేయించాలని కోరుతూ శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు నీరటి మల్లేష్, యూనియన్ శంషాబాద్ అధ్యక్షుడు ప్రవీణ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నీరటి మల్లేష్ మాట్లాడుతూ



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎండలకు తట్టుకోలేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విపరీతంగా కొడుతున్న ఎండలకు కార్మికులు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారికి సమయపాలన పై దిశా నిర్దేశం చేయాలని కోరారు. ఈ రెండు నెలల ఎండాకాలం ముగిసే వరకు ఉదయం 5 గంటల నుంచి 12:00 వరకు పని చేయించాలని కోరారు. ఎలాగైనా మళ్లీ రేపు పని చేయడానికి శక్తి ఉండి పనిచేయాలి కనుక ఎండాకాలంఉన్నన్ని రోజులు పని గంటల్లో సర్దుబాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ శంషాబాద్ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షులు యాదమ్మ, మున్సిపాలిటీ జిల్లా ఉపాధ్యక్షుడు డి నాగేష్, శంషాబాద్ మున్సిపాలిటీ కమిటీ సభ్యుడు నర్సింగ్ రావు, ఇందిరా, సత్తయ్య, సాయి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి సతీమణి సీత రంజిత్ రెడ్డి

### అమ్మపల్లి సీత రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శంషాబాద్, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల కేంద్రం చేవెళ్ల పార్లమెంట్ రాజేంద్ర నగర్ నర్కూడ, చౌదరిగూడ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు శంషాబాద్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి సతీమణి సీత రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. సీతరంజిత్ రెడ్డి ముందుగా సీత రామస్వామి అమ్మపల్లి ఆలయంలో దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదినంతరం నర్కూడ గ్రామాల్లో గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు.మహా లక్ష్మి, మహిళలకు ప్రతి నెల రూ. 2500, రూ. 500/ – లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా రూ 15,000/– రైతులకు, కౌలు రైతులకు, రూ 12,000/ – వ్యవసాయ కార్మికులకు, రూ 5,00/– వరి పంటలకు బొనస్ చేయూత వృద్దులకు నెలకు రూ. 4000/– పెన్షన్,రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమ10, లక్షలకు పెంపు యువ వికాస్, అర్హులైన విద్యార్థులకు రూ. 5 లక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు నాల మాయం చేసి అక్రమ నిర్మాణాలు

### -అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల మౌనం

### -అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి -స్థానిక ప్రజల డిమాండ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి గ్రామ పరిధిలో ఉన్న సులేమాన్ చెరువు నాలాను కొందరు వ్యక్తులు పూడ్చివేసి దానిపై యదేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్న రెవిన్యూ సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

చెరువు నాలపై మట్టి కప్పి మాయాజాలం చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి

గ్రామ పరిధిలో ఉన్న సులేమాన్ చెరువు నాలాను కొందరు వ్యక్తులు పూడ్చివేసి దానిపై నిర్మాణాలు చేపట్టిందుకు పూను కున్నారు. నాలా మొత్తం పూడ్చివేసి దానిపై మట్టి పోసి చదును చేస్తూ భారీ నిర్మాణానికి కంకణం కట్టుకున్నారని,అయితే ఈ నాలా అన్యాక్రాంతం కాకముందే రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, అధికా రులు నాలను పరిరక్షించి పునరుద్ధరించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నాలను పూడ్చిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలకిషన్

**మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బేర బాలకిషన్(బాలన్న )ఆకుల అరవింద్ కుమార్ రంజిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో స్వయంగా కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో సరూర్నగర్ డివిజన్ రామకృష్ణాపురం డివిజన్లో ఎన్నికల్లో అనునరించాల్సిన ఎన్నికల వ్యూహం పై నుదీర్ఘంగా చర్చించారు.పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా మహేశ్వరం అర్బన్ ప్రాంతంలో పకడ్బందీ వ్యూహం తో భారీ మెజార్టీ తీసుకురావడానికి కృషి చేస్తామని బేరాబాల కిషన్ (బాలన్న )ఆకుల అరవింద్ కుమార్ అన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్

**తలకొండపల్లి, కల్వకుర్తి, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన యోన్నం దివాకర్ రెడ్డి ఇటీవల కందుకూరు-నేదునూర్ గేట్ దగ్గర బైక్ యాక్సిడెంట్ గురై హైదరాబాదులోని మ్యాక్స్ కూర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయాన్ని ఉప్పల వేంకటేశ్ మిత్ర మండలి సభ్యులు గ్రామ యువ నాయకుడు సంపత్ కుమార్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హాస్పిటల్ వెళ్లి యోన్నం దివాకర్ రెడ్డిని పరామర్శించడం జరిగింది. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ శంకర్, తిరుపతి యువ నాయకులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య

### -మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య

**మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

ఉపాధి హామీ కూలీల కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీల కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు.

కందుకూరు మం డల పరిధిలోని చిప్పలపల్లి గ్రామంలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పనులు ఆరు వారాలుగా జరుగుతూ ఉన్నాయని పని ప్రదేశానికి వెళ్లి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య తో కలిసి పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసు కుని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసల నివారణ కోసం గ్రామీణ స్థాయిలో పేదలకు ఓ నిర్దిష్ట పని పథకం కావాలని 2005 కు ముం దు వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తే 2005లో మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిందని 2005 నుంచి 2013 వరకు బ్రహ్మాండంగా నడిచిన ఈ పథకం 2014 తర్వాతచిన్నచిన్న కారణాలు చూపుతూ పథకానికి నిధులు తగ్గిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లను విధులను తొలగించి పథకాన్ని చిన్నబిన్నం చేస్తున్న పరిస్థితి ఈ పథకాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఎండలో పనులు చేస్తున్నా మంచినీళ్లు లేవు, దెబ్బలు తగిలితే వైద్యకిట్టు లేదు, నీడ కోసం టెంట్ లేదు పనులు చేయడానికి పారా గడ్డపార గంపలు లేవు అయినా పనులు చేయాలంటే ఎలా చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పేదలకు ఉపయోగపడుతున్న ఈ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని సక్రమంగా అమలుపరు స్తలేదని ఆయన దుయ్యబట్టార. ఆరు వారాలుగా చిప్పలపల్లి గ్రామ కూలీలు పనిచేస్తుంటే ఇంతవరకు వారికి పే షిప్ లుఇవ్వలేదు.బిల్లులు రాలేదు ఏం తిని పనిచేస్తారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన మండిపడ్డారు.

కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 వందలు ఇవ్వాలని 200 రోజులు పనులు కల్పించాలని ఉపాధి హామీ చట్టంలో పేర్కొన్నట్టు నీడ కోనం టెంటు పసిపిల్లలనుఅడించడానికి ఆయాలు మంచినీటి సౌకర్యం రవాణా సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని అనలే ఎండాకాలం ఎండను తట్టుకొవాలంటే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూడా అందించా లని వారు డిమాండ్ చేశారు. లేనియె డల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామ ని వారు హెచ్చరించారు. ఈ వరిశీలన కార్యక్రమం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, అంజమ్మ, కమల, మంగమ్మ, యాదమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### -మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్

**మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)**

రంజాన్ వండుగ నందర్భంగా ముస్లిం సోదరులందరికీ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కేఎల్ఆర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను మహేశ్వరం నియోజకవర్గంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉ పవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే పాత బస్తీలో మెట్రో రైలు లైన్‌కు శంకుస్థాపన చేయటంతో పాటు మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులను పెంచిందని కేఎల్ఆర్ గుర్తు చేశారు.

మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికి స్థలాలను సమకూర్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుండాలని ఆయన ప్రార్థించారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com